## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:186 | శుక్రవారం జనవరి 30, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం

**ముగ్గురికి బెయిల్ మంజూరు..మరో ఇద్దరికి రద్దు**



2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

- బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ నోటీసులు
- నేటి మధ్యాహ్నం విచారణ చేపడతామని వెల్లడి



ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. పేజి 2లో ▶

# దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

## ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ

### రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించదని వ్యాఖ్య



పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తామూ మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని స్పష్టం చేశారు. ఃూష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్ధిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ధి పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

### అశ్రునయనాల మధ్య అజిత్

## అంత్యక్రియలు

**ప్రభుత్వ లాంఛనాలతో దివంగత నేతకు వీడ్కోలు**


**కేంద్రహోంమంత్రి అమిత్ షా తదితరుల నివాళి**



అశ్రునయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ శ్రద్ధాంజలి ఘటించారు. తమ అభిమాన నేతకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రతిష్ఠాన్ మైదానానికి ప్రజలు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవార్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం ఉద్యం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పేజి 2లో ▶

## ప్రాజెక్టులు చేపట్టే విషయంలో ఏపీ బెంచ్‌మార్క్ కావాలి: ఏపీ సీఎం చంద్రబాబు

- ఏపీ బెంచ్‌మార్క్: మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే ఒక బెంచ్‌మార్క్(ఆదర్శం)గా నిలవాలని సీఎం స్పష్టం చేశారు.
- రహదారుల విస్తరణ: రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్‌ను మరింత విస్తరించడం, రోడ్ డెన్సిటీని పెంచడంపై సుదీర్ఘంగా చర్చించారు.
- 4 లేన్ల నిర్మాణం: ప్రస్తుతం అందుబాటులో ఉన్న 2 లేన్ల జాతీయ రహదారులను 4 లేన్లుగా అభివృద్ధి చేసేందుకు తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



అమరావతి: రాష్ట్రంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారులు, రోడ్ డెన్సిటీ పెంపు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో చేపట్టిన ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతి, కొత్త రహదారుల నిర్మాణం తదితర అంశాలపై సీఎం సమీక్షించారు. ప్రాజెక్టులు చేపట్టే విషయంలో ఏపీ బెంచ్ మార్క్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. సమీక్షా సమావేశంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హాజరయ్యారు.

## పర్యాటకంగా రాష్ట్రం అభివృద్ధి

**నక్కపల్లి ఉత్సవ్ ఏర్పాట్లు పరిశీలించిన అనిత**



రాష్ట్ర పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గురువారం అనకాపల్లి జిల్లాలో అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పేజి 2లో ▶

## జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల దోపిడీ

**మత్స్యకారులను పూర్తిగా మోసం చేశారు**

**వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహించారు. జగన్ హయాంలో చాలా బకాయిలు పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 2లో

# కేసీఆర్‌కు నోటీసులు..

## ఇది విచారణ కాదు.. ప్రతీకారం:



హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. కక్ష సాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది విచారణ కాదని, ప్రతీకారమని, రాజకీయ దురుద్దేశమని విమర్శించారు. సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు.
పేజి 2లో ▶

## నిశ్చింతగా ఉండండి.. ఆ ప్రచారం పూర్తిగా అవాస్తవం: సజ్జనార్



బంగారం రేట్లు పెరగడంతో చైన్ స్నాచింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్‌లో మకాం వేశాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. 2లో

## మేడారం అభివృద్ధికి కేంద్రం సాయం చేయలేదు: పొంగులేటి



మేడారం: మేడారం అభివృద్ధికి కేంద్రం నయా పైసా సాయం చేయలేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి చెప్పారు. మేడారంలో మంత్రి సీతక్కతో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మేడారం అభివృద్ధికి కేంద్రం రూ.3.26 కోట్లు ఇచ్చినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. అందులో వాస్తవం లేదు. కిషన్ రెడ్డి మాటలు చెప్పడం తప్ప.. చేసిందేమీ లేదు. మేడారాన్ని పూర్తిస్థాయిలో మేం అభివృద్ధి చేస్తాం" అని తెలిపారు.

## అమ్మ పుట్టినరోజునాడు రెండు జిరాఫీలను దత్తత తీసుకున్నా:



విశాఖపట్నం: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. తన తల్లి అంజనా దేవి జన్మదినం సందర్భంగా జూపార్క్‌లోని రెండు జిరాఫీలను ఏడాదిపాటు దత్తత తీసుకుంటున్నట్లు పవన్ ప్రకటించారు. రెండు జిరాఫీలకు ఏడాదిపాటు అయ్యే ఖర్చు మొత్తం భరించనున్నట్లు తెలిపారు. జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పేజి 2లో ▶

# మానవసేవే మాధవసేవ 2026

## నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీ

మల్కాజిగిరి





జనవరి 29 (జనసముద్రం న్యూస్ ):
మానవసేవే మాధవసేవ గ్రూప్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం మల్కాజ్‌గిరి సాయి నగర్‌లోని సాయిబాబా దేవాలయం వద్ద భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు, సాయిబాబా దేవాలయ ట్రస్ట్ సభ్యులతో
పాల్గొని భక్తులకు క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ ట్రస్ట్ సభ్యులు ప్రభాకర్, అశోక్ ముదిరాజ్, సతీష్ , దేవాలయ మేనేజర్ శ్రీనివాస్‌తో పాటు మానవసేవే మాధవసేవ సభ్యులు సాంబ రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షుడిగా వినోద్ కుమార్



మొయినాబాద్ మున్సిపాలిటీ లోని హిమాయత్ నగర్ లో నీ కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షుడు వినోద్ కుమార్ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తు ఆనందం వ్యక్తంచేశారు ఇట్టి విషయం పై వినోద్ కుమార్ మాట్లాడుతూ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ సంఘం అభివృధి కొరకు యువత ప్రోత్సాహానికి ఎల్లపుడు ముందు ఉంటానని తెలియజేయడం జరిగింది సామాజిక సంస్కృతిక విద్యా క్రీడా కార్యక్రమలను మరింత బలోపేతం చేస్తానని సంకల్పం వ్యక్తం చేశారు అలాగే శాలివాహన సంఘానికి సంబంధించి గాని ప్రభుత్వం నుండి గాని సంఘ సభ్యులకు అందేలా దగ్గరుండి జరిపిస్తానన్ని చెపుతూ హిమాయత్ నగర్ గ్రామా ప్రజలకు ఎల్లపుడు తోడు ఉంటానని తెలియజేయడం జరిగింది నేను ఎన్నుకునేందుకు మల్ల ఒకసారి సంఘం సభ్యులకు గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నిలువెత్తు బంగారం తో (బెల్లం)తులాభారం సమర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.





జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జనవరి 29)
రాయికల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు. ఈ సందర్భంగా రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహేంద్ర బాబు గారు జగిత్యాల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్ గారు 2023లో గెలుపొందాలని వెంకటేశ్వర స్వామి వారిని మొక్కుకోగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు నిలువెత్తు బెల్లం జోకి తులాభారం సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి
వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని సిట్ పేర్కొంది. ఈ కేసులో ఇటీవల మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మాజీ ఎంపీ సంతోష్‌రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. ప్రధానంగా ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రులు
కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులను సిట్ విచారించిన విషయం తెలిసిందే. తాజాగా.. కేసీఆర్‌నూ విచారించాలని సిట్ నిర్ణయించింది. ఇందులో భాగంగానే విచారణ చేపట్టేందుకు సిట్ అధికారులు సన్నద్ధమైనట్టు సమాచారం. రెండేళ్లుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సిట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసి.. సీపీ సజ్జనార్ నేతృత్వంలో మార్పులు చేర్పులు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన పోలీస్ అధికారులను విచారించి, వారిని రిమాండ్‌కు తరలించారు. ఆ తరువాత ఫోన్ ట్యాపింగ్‌లో బాధ్యులుగా ఉన్నవారిని విచారించి వారి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా.. మాజీ ముఖ్యమంత్రిని సిట్ అధికారులు విచారించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే కేసీఆర్ ఈ విచారణకు హాజరవుతారా? లేదా? అనేది ఉత్కంఠగా మారింది.

# కేసీఆర్‌కు నోటీసులు..

## ఇది విచారణ కాదు.. ప్రతీకారం:

మొదటి పేజీ తరువాయి
ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.
"సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. వివిధ పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం.. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి.. ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు.. ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తాం"అని కేటీఆర్ తెలిపారు.
ఎన్నికలు జరుగుతున్నాయనే కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ బాధాకరమన్న ఆమె.. సిట్ విచారణ సీరియస్‌గా జరగట్లేదని ఆక్షేపించారు. ఈ కేసులో విచారణ ఎక్కడో ఒక దగ్గర పూర్తికావాలని పేర్కొన్నారు. విచారణను పూర్తి చేసే ఉద్దేశం ఉందా లేదా అనేది ఎవరికీ అర్థం కావడంలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ నేరస్థులకు శిక్షపడాల్సిందేనని స్పష్టం చేశారు.

# నిశ్చింతగా ఉండండి.. ఆ ప్రచారం పూర్తిగా అవాస్తవం: సజ్జనార్

మొదటి పేజీ తరువాయి
ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ఇలాంటివి నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు.
"దయచేసి సోషల్ మీడియాలో వచ్చే ధ్రువీకరించని వార్తలను, భయపెట్టే పోస్టులను ఫార్వార్డ్ చేయకండి. భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితం. శాంతిభద్రతల పరిరక్షణలో మాకు సహకరించండి. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయండి. నిశ్చింతగా ఉండండి. మీ భద్రతే మా బాధ్యత!!" అని పేర్కొన్నారు.

# అమ్మ పుట్టినరోజునాడు రెండు జిరాఫీలను దత్తత తీసుకున్నా:



మొదటి పేజీ తరువాయి
జూ పార్కులో నూతనంగా నిర్మించిన ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను పవన్ ప్రారంభించారు. జూపార్కులోని నీటి ఏనుగులు, నల్ల ఎలుగుబంట్లు, పులులు, సింహాల ఎన్‌క్లోజర్ల వద్దకు వెళ్లి వాటికి ఆహారం అందించారు. వాటి పేర్లను జూ క్యురేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఏనుగులు, జిరాఫీల శాలలను పరిశీలించారు. కంబాలకొండ ఎకో పార్కులో నగరవనాన్ని ప్రారంభించారు. ఎకో పార్కులోని చెక్క వంతెనపై వాక్ చేశారు. అక్కడ పెరుగుతున్న మొక్కల వివరాలను అధికారులను అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులారా.. బీ అలర్ట్!

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్....



ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే ఉద్యోగం ఊడినట్లే!
ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు
ప్రచార ఫోటోలో ఒక్క ఫోటో దొరికిన ఇంతే సంగతులు.
మున్సిపల్ ఎన్నికల ప్రచారం రెండు రోజుల్లో జోరందుకొంటుంది. ఈ సమయంలో, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల సభల్లో, ప్రచారాల్లో పాల్గొంటున్నారా వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ఫలానా పార్టీకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారా అయితే, తస్మాత్ జాగ్రత్త! మీ ఉద్యోగం ప్రమాదంలో పడినట్లే! పుర పోరు నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ( టి ఎస్ ఈ సి ) ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే, వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది.

# అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

మొదటి పేజీ తరువాయి
ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఎపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత భౌతికదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి
ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మరోవైపు విమాన ప్రమాదంపై డీజీసీఏ, ఏఏఐబీ దర్యాప్తు మొదలైంది. బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దట్టమైన పొగమంచు, విజిబులిటీ తక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం. ఐతే.. దర్యాప్తు తర్వాత పూర్తి నివేదిక వస్తుంది. అందులో ఏం చెబుతారన్నది తేలాల్సిన అంశం. అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్రలో మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఆయనది ప్రమాద మరణమా, లేక కుట్ర పూరిత హత్యా అనే సందేహాలు ఉన్నాయి. అయితే ఈ అనుమానాలను శరద్ పవార్ తోసిపుచ్చారు.

# పర్యాటకంగా రాష్ట్రం అభివృద్ధి



మొదటి పేజీ తరువాయి
రాష్ట్ర పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గురువారం అనకాపల్లి జిల్లాలో అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనకాపల్లి ఉత్సవ్ నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం తీరంలో.. విద్యుత్ దీపాలు, బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, లైవ్ బ్యాండ్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా ఉన్నారు. అనకాపల్లి ఉత్సవ్‌ను ఈనెల 30, 31 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని హోం మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీలో పర్యాటక శాఖ అభివృద్ధి చెందుతోందని చెప్పుకొచ్చారు. గతంలోనూ విశాఖపట్నం ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక కళాకారులకు ఈ ఉత్సవాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోం మంత్రి తెలిపారు. ఈ మేరకు ముత్యాలమ్మపాలెం తీరంలో అనేక కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. కొండకర్లలోనూ వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని వివరించారు. అనకాపల్లిలో ఫ్లవర్ షో, క్రాకర్స్ షో, సంగీత విభావరి సహా కార్నివాల్‌నూ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. గజ ఈతగాళ్లను కూడా తీరంలో సిద్ధంగా ఉంచుతున్నామన్నారు.ఠ

# జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల దోపిడీ

మొదటి పేజీ తరువాయి
వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వారికి కేటాయించిన డబ్బులు ఇతర వాటికి ఉపయోగించారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో వల, తెప్ప ఏవీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. చిరిగిన వలను కుట్టుకోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. విజయవాడలో గురువారం ఏపీ ఫిషరీస్ ఛైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార సభ జరిగింది. ఏపీ ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇతర రాష్టాల్లో ఫిషరీస్ సొసైటీ వృద్ధి చెందిన తీరుపై అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏపీలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. 2019కి ముందు చంద్రబాబు మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా సరిచేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందించే సహకారంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఛైర్మన్, డైరెక్టర్ అని కాకుండా అందరూ కలిసి మత్స్యకారులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బీసీల్లో ఉన్న అన్నికులాల వారు ఆర్థికంగా ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల వల్ల ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో మత్స్యకారుడు చనిపోతే వారికి రూ.5లక్షల పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ 18 నెలల్లో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎంతో సాయం అందించిందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం మత్స్యకారులకు పూర్తిగా అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి
ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. అయితే.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి, ముప్పిడి అవినాశ్ రెడ్డి బెయిల్ పిటిషన్లను మాత్రమం న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ వచ్చిన ముగ్గురికి కోర్టు పలు షరతులను విధించింది. ప్రధానంగా పాస్‌పోర్టులను మేజిస్ట్రేట్ కోర్టులో సమర్పించాలని, న్యాయమూర్తి అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. అదే విధంగా బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి కూడా పలు కీలక ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. ఈ షరతులకు సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది. ఇక ఈ కేసులో ఇప్పటికే ఐదుగురికి బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సెక్రెటరీగా ఉన్న ధనుంజయ్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప, రాజంపేట ఎంపీ అవినాశ్ రెడ్డి సహా మరొకరికి బెయిల్ వచ్చింది. తాజాగా మరో ముగ్గురికి కూడా బెయిల్ లభించింది. దీంతో ఈ కేసులో మొత్తం ఎనిమిది మందికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు వంద రోజుల తర్వాత సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు

# ఆదివాసీల ఆరాధ్య దైవాలైన వనదేవతల మొక్కులు చెల్లించుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి

ఎల్కతుర్తి జనవరి 29 (జనసముద్రం)

సమ్మక్క--సారలమ్మలను దర్శించుకుని, నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించిన ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజి గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుఖినే సంతాజి మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలంతా వనదేవతల ఆశీర్వాదాలతో చల్లగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వనదేవతల కృపతో ప్రజల జీవితాల్లో శాంతి, సుభిక్షత, సమృద్ధి కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ముప్పు మహేందర్, ముల్కనూరు సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, ఆదరి రవీందర్, గాంధీనగర్ సర్పంచ్ కేతిరి లక్ష్మారెడ్డి, బావుపేటకు చెందిన బత్తిని రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమం "మన ఇంటి మాట టమీ సమస్య మా బాధ్యతఉ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ

జనసముద్రం న్యూస్ జనవరి 29 మొయినాబాద్ మండలం నక్కలపల్లి.

నక్కలపల్లి గ్రామంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో గ్రామ సర్పంచ్ శ్రీ మంగళారం యాదయ్య ఆధ్వర్యంలో "మన ఇంటి మాట", ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమం, "మీ సమస్య మా బాధ్యత" అనే నినాదంతో గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని ఇంటింటికి వెళ్లి కలుసుకుని వారి సమస్యలు, అవసరాలు తెలుసుకోవడం, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ శ్రీ మంగళారం యాదయ్య , తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే పాలన ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఉప సర్పంచ్ శ్రీ గౌండ్ల నిరంజన్ గౌడ్ , మాట్లాడుతూ,ఈ కార్యక్రమం ద్వారా తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, లైట్లు, పెన్షన్లు, ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను నమోదు చేసి, సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు అశ్విని, రవీందర్ ,మల్లేష్, జీవన్ ,కార్యదర్శి యాదగిరి, కారోబార్ నరేందర్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని పాలకవర్గం విజ్ఞప్తి చేసింది. సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మాట్లాడుతూ నక్కలపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని అన్నారు.





# ఎమ్మెల్యే జారే జూపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 3 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన శీను

జనసముద్రంన్యూస్.

అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ కాంగ్రెస్ పార్టీ తరుపున మూడో వార్డు అభ్యర్థి అయిన చిన్నంశెట్టి శ్రీను భారీ ర్యాలీగా జన సంద్రోహంలో నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్కు పట్టంకట్టాలని రానున్న రోజుల్లో పట్టణాని సుందరంగా తీర్చి దిద్దుకుందామని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ. జూపల్లి ప్రమోద్. ఆకుల శ్రీను. పసుపులేటి శేఖర్. చిన్నంశెట్టి నాగు. పంచకర్ల సురేష్. చిన్న శెట్టి పవన్. చిన్నంశెట్టి శ్రీను. వెన్నశెట్టి శ్రీను. అయినాల స్నేహిత. చిన్నంశెట్టి నాగేంద్రరావు. చిన్నంశెట్టి సుబ్బారావు. బండి రాజేష్. ఐదిర సాయి. మహిళా కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వనదేవతలు సమ్మక్కసారలక్క మహా జాతరలో శాంతిభద్రతలపై పోలీసుల ప్రత్యేక దృష్టి

ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆదేశాలు

ఎల్కతుర్తి జనవరి 29 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామం, అలాగే భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న సమ్మక్క--సారలక్క జాతరకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహాజాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ ఆదేశాల మేరకు ఎస్సై రాజు, ఎస్సై దివ్య, వేలేరు ఎస్సై సురేష్ నాయక్, ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్‌లతో పాటు సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు. జాతర జరుగుతున్న 28, 29, 30 తేదీల్లో భద్రతా చర్యలను మరింత కఠినంగా అమలు చేస్తామని పోలీసులు తెలిపారు. జాతర సందర్భంగా భక్తులు, ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని సీఐ పులి రమేష్ కోరారు. సమ్మక్క--సారలక్క గద్దెలపైకి దేవతలు వచ్చేంతవరకు ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలను పాటిస్తూ పోలీసుల సూచనలను అనుసరించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.



# సిపి సజ్జనార్ కు శుభాకాంక్షలు తెలిపిన ఓర్సు ముత్యాలు

జనసముద్రం న్యూస్ జనవరి 29 : డిండి :-

తెలంగాణ రాష్ట్ర పోలీస్ కమిషనర్ (సీపీ) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ ను హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో గురువారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం వద్దెరగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో సజ్జనార్ ను శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్ర సమాచార కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సమాచార హక్కు సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు: బాబురామ్ నాయక్

జన సముద్రం న్యూస్ జనవరి29.దేవరకొండ. నల్గొండ జిల్లా

తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ ని సమాచార హక్కు సేవా సొసైటీ (రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ) వ్యవస్థాపక అధ్యక్షులు (చైర్మన్ & ప్రెసిడెంట్) కేతావత్ బాబురామ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో, కమిషనర్ కి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ యాక్ట్) ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడానికి తమ సొసైటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సామాన్య ప్రజలకు చట్టం పట్ల అవగాహన కల్పించడంలో కమిషన్ అందిస్తున్న సహకారం గొప్పదన్నారు. రాబోయే రోజుల్లో సమాచార హక్కు చట్టాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని వారు కమిషనర్ ని కోరారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆప్తమాలజిస్ట్ లయన్ చంద్రశేఖర్. సహకారంతో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గోవర్ధన్ రెడ్డి. ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 80 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని పిఆర్ఓ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల్లో కంటి చూపు సమస్యలు ఉన్న 15 మంది విద్యార్థులను గుర్తించడం జరిగింది. కంటి చూపు సమస్య ఉన్న 15 మంది విద్యార్థులకు వచ్చే వారం కళ్లద్దాల పంపిణీ చేస్తామని లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ అధ్యక్షులు లయన్ గోవర్ధన్ రెడ్డి. తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంఈఓ చంద్రా నాయక్, గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ, ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ శోభ రాణి, లయన్స్ క్లబ్ అమనగల్ సెక్రటరీ లయన్ గంప శ్రీనివాస్, కోశాధికారి లయన్ శ్రీనివాసరెడ్డి, లయన్ సభ్యులు లయన్ మోహన్ రెడ్డి, లయన్ పాండు రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అరవింద్ కుమార్, వార్డు సభ్యులు బాలరాజు, ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.



## గాయపడిన విద్యార్థులను పరామర్శించిన లోకల్ ఎమ్మెల్యే





చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ : జనసముద్రం న్యూస్ జనవరి 29 మొయినాబాద్ మున్సిపల్

గాయపడిన విద్యార్థులను పరామర్శించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యనిన్న సాయంకాలం పాఠశాల నుండి విద్యార్థులు తమ ఇళ్లకు తిరిగి వెళుతున్న సమయంలో అజీజ్ నగర్ సమీపంలోని మృగవాని పార్క్ వద్ద విద్యార్థులతో వెళుతున్న స్కూల్ బస్సు బోల్తా పడిన ఘటనలో గాయపడిన చిన్నారులను చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య పరామర్శించారు.ఘటన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య గాయపడిన విద్యార్థులు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అవసరమైన మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మధిరలో రైలు దిగుతూ ప్రమాదం.. యువకుడికి గాయాలు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..

రైలు దిగే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి ఓ యువకుడు గాయపడిన ఘటన బుధవారం మధిర రైల్వే స్టేషన్లో చోటుచేసుకుంది. సుమారు 25 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని యువకుడు.. రైలు కదులుతుండగా దిగబోయి ప్లాట్ఫాం, పట్టాల మధ్య పడిపోయాడు. తలకు గాయం కావడంతో స్పృహ కోల్పోయిన బాధితుడిని స్థానికులు తక్షణమే మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలిసిన 9848114202, 9963641484 నంబర్లకు సంప్రదించాలని పోలీసులు కోరారు.



# ఉచిత హెల్త్ క్యాంపును వినియోగించుకోండి జిహెచ్ఎంసి

**సంపూర్ణ ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలు**

**పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత సర్వైకల్ బ్రెస్ట్ క్యాన్సర్ చికిత్స**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జనవరి 29

గురువారం జిహెచ్ఎంసి మరియు కర్కినోస్ ఇండియన్ క్యాన్సర్ సొసైటీ మరియు ఒరాకిల్ సంస్థలు ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సర్కిల్ మల్కాజిగిరి, మౌలాలి,అల్వాల్ సర్కిల్ లకు సంబంధించిన పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత సర్వైకల్ బ్రెస్ట్ క్యాన్సర్ మరియు ఓరల్ స్క్రీనింగ్ నిర్వహించుట జరిగినది.కార్యక్రమంలో శ్రీ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ జోనల్ కమిషనర్ మల్కాజిగిరి వారు ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించినారు. కర్కినోస్ ఇండియన్ క్యాన్సర్ సొసైటీ మరియు ఒరాకిల్ సంస్థలు మరియు జిహెచ్ఎంసి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపును జిహెచ్ఎంసి సిబ్బంది అందరూ ఉపయోగించుకోవాలని ఏదైనా పాజిటివ్ ఉన్నట్లయితే ఇట్టి సంస్థలు వ్యాధి వ్యాప్తి జరగకుండా నిరోధించడానికి పూర్తి స్థాయిలో నయం అయ్యేంత వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తారని తెలిపినారు, పారిశుద్ధ్య



కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజ ఆరోగ్యంగా ఉంటుందని అందుకు వారి ఆరోగ్య పరిరక్షణకై కమిషనర్ జిహెచ్ఎంసి ఆదేశాను సారము హెల్త్ క్యాంపు నిర్వహించుట జరుగుతున్నదని తెలిపినారు. కార్మికులు మద్యం పొగాకు సిగరెట్లు గుట్కా తంబాకు ఒంటి వ్యసనాలకు బానిస కారాదని అపరిశుభ్రమైన వాతావరణంలో విధులు నిర్వహించి కార్మికులు తమ ఆరోగ్య సమస్యలు రాకుండా హెల్త్ చెక్ చేయించుకోవాలని వ్యసనాలకు బానిసలు కారాదని తెలిపినారు. కార్మికులు ఎక్కువ శాతం పేదరిక నుండి వచ్చిన వారు ఉన్నందున వారి ఆరోగ్యం పై శ్రద్ధ కనబరచాలని అనారోగ్యం కు గురిఅయినట్లయితే కుటుంబం ఇంకా ఆర్థికంగా వెనుకబడిపోతుందని తెలిపినారు. అందుకోసం కార్మికులు సంపూర్ణ ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలకు భయపడొద్దు అని క్యాన్సర్ పరీక్షలకు ముందుండి మరి నిర్వహించుకోవాలని సమస్య ఉన్నట్లయితే తొలి దశలోనే నివారణ చర్యలు చేసుకోవచ్చని తెలిపినారు.కార్యక్రమంలో శ్రీమతి పద్మజ ముఖ్య ఆరోగ్య అధికారి జిహెచ్ఎంసి వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో అందరూ కార్మికులకు బ్రెస్ట్ క్యాన్సర్ మరియు ఓరల్ స్క్రీనింగ్ పరీక్షలు దశలవారీగా నిర్వహించుచున్నట్లు తెలిపినారు ఫిబ్రవరి చివరి వారంలో కార్మికుల అందరికీ మరొకసారి స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహిస్తామని తెలిపినారు.

కార్యక్రమంలో శ్రీ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ జోనల్ కమిషనర్ మల్కాజిగిరి మరియు శ్రీమతి పద్మజా ముఖ్య వైద్యాధికారి జిహెచ్ఎంసి, డాక్టర్ కే మంజుల వైద్యాధికారిణి, గోపాల్ రావు డిప్యూటీ కమిషనర్ మౌలాలి , చింత శ్రీనివాస్ సానిటరీ సూపర్వైజర్, కిరణ్ పవర్ ఏఈ గణ వృర్ధ శానిటరీ జవాన్ భాస్కరరావు గోవిందమ్మ వెంకటేష్ గిరి ఎస్ ఎఫ్ ఏ ., మరియు మల్కాజిగిరి మౌలాలి సర్కిళ్లకు సంబంధించిన కార్మికులు కరికినోస్ హెల్త్ కేర్ వైద్య బృందము తదితరులు పాల్గొనారని డాక్టర్ కే మంజుల మల్కాజిగిరివైద్యాధికారిని తెలిపారు.

# ఉపకార వేతనాల కొరకు షెడ్యూల్డ్ కులముల విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 29, 2026:

జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు వివరాలు నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, జిల్లా తపాలా శాఖ అధికారితో కలిసి మండల విద్యాధికారులు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా 100 శాతం ఉపకార వేతనాల వివరాలు ఆన్ లైన్ లో లో నమోదు చేయాలని తెలిపారు. రాజీవ్ విద్యా దీవెన పథకం ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో అర్హులైన 9, 10 తరగతులు చదువుచున్న షెడ్యూల్డ్ కులముల



విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 3 వేల 500 రూపాయల చొప్పున విద్యార్థి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ కులముల విద్యార్థులైన ప్రతి బాలికకు 1 వేయి 500 రూపాయలు, ప్రతి బాలునికి 1 వేయి రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. వివరాల నమోదు కొరకు అర్హులైన ప్రతి విద్యార్థి మీ-సేవా ద్వారా తీసుకున్న కుల ధ్రువీకారణ, నూతన ఆదాయ ధ్రువీకారణ పత్రాలు, విద్యార్థి పేరు మీద తీసుకున్న బ్యాంకు ఖాతా / పోస్టల్ బ్యాంకు ఖాతాను ను కలిగి ఉండి, విద్యార్థి ఆధార్ కార్డు నవీకరణ చేసుకొని, బ్యాంకు ఖాతాను ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తో అనుసంధానం చేసుకొని ఫ్ట్రజూం:7/వశ్రీఖఅస్త్రుఖఖువజూఖం.ఎస్త్రస్త్ర.స్త్ర శీజ.ఙఅ వెబ్ సైట్ ద్వారా ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేని షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు వాటి నమోదు, మంజూరు బాధ్యతలు వసతి గృహ సంక్షేమ అధికారులు, మీ-సేవా నిర్వాహకులు తీసుకోవాలని, మీ-సేవ లో నమోదు అయిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి వెంటనే జారీ చేసే విధంగా ఆయా మండలాల తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల పేరు మీద బ్యాంకు ఖాతా తెరిచే బాధ్యత లను జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా పోస్టల్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలలో చదువుతున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థులను తరగతి వారిగా నివేదిక తయారు చేసుకొని, అర్హత కలిగిన విద్యార్థుల జాబితాను మండల విద్యాధికారులకు అందించాలని తెలిపారు. ఈ ప్రక్రియ అంతా 5 రోజులలో పూర్తి చేసి 100% శాతం ఉపకార వేతనాల నమోదు పని చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 29, 2026:

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం





జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి,







**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జనవరి 29, 2026:

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్న వారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారిని అనుమతించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు పూర్తి చేసిన అభ్యర్థులు హెల్ప్ డెస్క్ వద్ద పరిశీలించుకుని సరైన నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ,,

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్,,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 29:

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీ చేస్తున్నట్టు తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ అన్నారు, గురువారం రోజున నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాల వారీగా పర్యటిస్తూ మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులకు సూచనలు సలహాలు అందజేస్తున్నట్టు, తెలియజేశారు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుపై




పోటీ చేస్తున్నట్టు, 90 శాతం పైగా ఉన్న ఎస్సీ. ఎస్టీ .బీసీ. మైనార్టీ, వర్గాల ప్రజలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించగలరని, తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల కు రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న పనిచేస్తున్నట్టు తెలిపారు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్, లక్షట్ పేట, బెల్లంపల్లి, కేతనపల్లి, చెన్నూర్, మున్సిపాలిటీలలోని అన్ని వార్డులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నట్టు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు పడాల శివతేజ, పాకాల దినాకర్, కిషోర్, సిరిపురం మధుకర్, పాల్గొన్నారు

# మధిర అభివృద్ధి చెందాలంటే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోనే సాధ్యం అని ఆలోచిస్తున్న మున్సిపల్ ప్రజలు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...




భట్టి విక్రమార్క నాయకత్వమే మధిరకు భవిష్యత్ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతో వేగవంతమైన అభివృద్ధి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇబ్బందులు తాత్కాలికమేనని ప్రజల విశ్వాసం భట్టి విక్రమార్క చొరవతో మౌలిక వసతులకు కొత్త ఊపు రోడ్లు,తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే నాయకత్వం కావాలి మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలిస్తే మధిరకు మరిన్ని నిధులు, పథకాలు వస్తాయని ప్రజల ఆశలు. పట్టణ రూపురేఖలు మారనున్నాయన్న ప్రజల ఆశాభావం భట్టి విక్రమార్క నాయకత్వంతోనే అభివృద్ధి సాధ్యం భట్టి విక్రమార్కకు మద్దతుగా మధిరలో బలపడుతున్న ప్రజాభిప్రాయం

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం 27-01-2026, మంగళవారం సాయంత్రం 3.00 గంటలకు, హైదరాబాద్, ఖైరతాబాద్‌లోని నవీబొూదీ పరిపాలనా భవనంలో జరిగినది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఏ.అబ్దుల్ ఖాదర్ గారి అధ్యక్షతన .కె.అశోక్ రెడ్డి ఐ.ఏ.ఎస్, ఎం.డి, మయాంక్ మిట్టల్ ఐ.ఏ.ఎస్, ఈ.డి నవీబొూదీ మరియు టి.జి.వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీ. బి.శ్యామ్ గారి చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదంగా జరిగినది.

ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్‌కు కార్యాలయ భవనం కొరకు స్థలం కేటాయింపు, టి జి వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధికారులకు కొరకు జి.ఎచ్.ఎం.సి పరిధిలో గృహ నిర్మాణ స్థలం కోరడం జరిగినది. రాష్ట్ర ఉద్యోగ సమాజం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎంప్లాయ్ హెల్త్ స్కీం వెంటనే అమలు అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేసారు.ఇట్టి కార్యక్రమంలో సెంట్రల్ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్.సహదేవ్, కోటాజీ, షౌకత్, లక్ష్మణ్ గార్లు, హైదరాబాద్ జిల్లా టి.జి.వో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ జి.ఆశన్న, ట్రెజరర్ మదుగూరి వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు ఎస్.ఎంజుల రెడ్డి , సంయుక్త కార్యదర్శులు డాక్టర్.క్రొత్త విద్యా సాగర్, మంచాల రవిందర్, పి.పెరయ, డాక్టర్.సునీత జోషి, ఎం.డి. గౌస్, పబ్లికేషన్ సెక్రెటరీ శ్రవణ్ రెడ్డి, ఆఫీస్ సెక్రెటరీ, గోపాలకృష్ణ, కార్యనిర్వాహక సభ్యులు టి.వి సరస్వతి, డాక్టర్.సాయిబాబా, బి .జ్యోతి, సి.జి.ఎం.చంద్రజ్యోతి, సిటీ, వివిధ జిల్లాల ఆఫీస్ బేరర్స్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ యొక్క ప్రాథమిక సభ్యులందరూ కార్యక్రమానికి పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ స్టెరాయిడ్ ఇంజక్షన్లను అక్రమంగా విక్రయిస్తున్న జిమ్ ట్రైనర్ అరెస్ట్ -- రూ. 1,20,000 విలువైన సొత్తు స్వాధీనం




యువత ప్రాణాలతో చెలగాటమాడుతూ, ఎలాంటి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అక్రమంగా స్టెరాయిడ్ ఇంజక్షన్లను విక్రయిస్తున్న ఒక వ్యక్తిని హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (వెస్ట్ జోన్) బృందం అరెస్ట్ చేసింది. నిందితుడి వద్ద నుండి సుమారు రూ. 1.20 లక్షల విలువైన ఇంజక్షన్లు మరియు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడి వివరాలు:
ృరషీద్ మత్లూబ్ ఖాన్ (40), వృత్తి: జిమ్ ట్రైనర్.
ృనివాసం: బిలాల్ మసీదు వెనుక, నటరాజ్ నగర్, జిర్రా, హైదరాబాద్.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:
ృ100 బాటిళ్ల మెఫెంటెర్మైన్ సల్ఫేట్ (వీవజూష్ట్రవత్వతీఎఱఅవ ాబశ్రీజూష్ఘ్వ) ఇంజక్షన్లు (ఒక్కొక్కటి 30ఎప్త).
ృఒక వీవో (ఎ×మూ 28జు) మొబైల్ ఫోన్.
ృమొత్తం విలువ: రూ. 1,20,000/-

కేసు వివరాలు: జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తున్న రషీద్ మత్లూబ్ ఖాన్, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బాడీ బిల్డింగ్ చేసే యువతను లక్ష్యంగా చేసుకున్నాడు. కండరాలు త్వరగా పెరగాలని కోరుకునే యువకులకు ఎలాంటి లైసెన్స్ లేదా డాక్టర్ సలహా లేకుండా ఈ ప్రమాదకరమైన స్టెరాయిడ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. నమ్మదగిన సమాచారం మేరకు వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు జిర్రా ప్రాంతంలో నిందితుడిని పట్టుకున్నారు.విచారణలో వెల్లడైన విషయాలు: నిందితుడు ఈ ఇంజక్షన్లను గుజరాత్‌లోని సూరత్ నుండి 'ఇండియా మార్ట్' ద్వారా తన భార్య (ఫర్జానా బేగం) పేరుతో కొరియర్ ద్వారా తెప్పించుకుంటున్నట్లు విచారణలో అంగీకరించాడు. ఇవి సాధారణంగా తక్కువ రక్తపోటు (ూశీష దీూ) చికిత్సకు వాడతారని, కానీ యువత వీటిని బాడీ బిల్డింగ్ కోసం వాడి ప్రాణాంతకమైన గుండె, కాలేయ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని పోలీసులు తెలిపారు. స్టెరాయిడ్లు కొనుగోలు చేసిన యువకులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి, నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు.

నేర చరిత్ర: నిందితుడు రషీద్ మత్లూబ్ ఖాన్ గతంలో కూడా పలు నేరాల్లో పాల్గొన్నాడు:
ృఅత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో (జతీ. చీశీ. 102/2026) పరారీలో ఉన్నాడు.
ృఅబిడ్స్ రోడ్ పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ. 256/2024) మరియు టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ. 86/2024)లలో ఇతనిపై కేసులు నమోదై ఉన్నాయి.టాస్క్ ఫోర్స్ వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ చ. యదేందర్, ఎస్.ఐ. ఎం.డి. జాహెద్ మరియు సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

## నిన్నటి నుండి ఇప్పటివరకు 80 లక్షల మంది దర్శనం

- **సమ్మక్క గద్దె సమయానికి కోటికి మించే అవకాశం**

**-- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

మేడారం సమ్మక్క--సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో చిట్ చాట్
లో మాట్లాడిన మంత్రి మాట్లాడుతూ, ఈరోజు దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

మేడారం శాశ్వత అభివృద్ధికి 70 ఎకరాల విస్తరణ
మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు.

బాసర--భద్రాచలం టెంపుల్ సర్క్యూట్
దక్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు.

జంపన్న వాగు అభివృద్ధి ప్రణాళిక
జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప--లక్నవరం--జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.

మేడారానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం
మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి
సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు.శనివారం వనప్రవేశంశనివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

### సింగరేణి సీఎస్ఆర్ పనులకు గుర్తింపుగా బీకన్ ఆఫ్ హోప్ అవార్డు

- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేసినందుకు గుర్తింపు**
- **జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు బహూకరణ**
- **ఐదేళ్లలో 15 కోట్ల రూపాయలకు పైగా సిఎస్ఆర్ నిధులతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు చేయూత.**



సింగరేణి సామాజిక భాధ్యత కార్యక్రమాలకు మరో గుర్తింపు లభించింది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టణాలు, గిరిజన గ్రామాల్లో చేపట్టిన సీఎస్ఆర్ పనులకు ప్రశంసగా బీకన్ ఆఫ్ హోప్ అనే అవార్డును పొందింది.

ఇటీవల భద్రాచలం ట్రైబల్ భవన్ లో జరిగిన సీఎస్ఆర్ సమిట్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ అవార్డును సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జి.వెంకట కిరణ్ కుమార్ కు, సీఎస్ఆర్ అధికారి శ్రీ గట్టు స్వామికి అందజేశారు.ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సేవలను ప్రశంసించారు. సింగరేణి సంస్థ గత ఐదేళ్ల కాలంలో 15 కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి పాఠశాలల భవనాలు, రోడ్లు, డ్రైనేజీలు వంటి ప్రజోపయోగమైన అనేక పనులను చేపట్టిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సంస్థకు బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇదే విధంగా సింగరేణి సంస్థ అన్ని జిల్లాల్లోనూ కోట్లాదిరూపాయలు వెచ్చించి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు మరియు విద్యా, వైద్యాభివృద్ధికి సీఎస్ఆర్ నిధులతో సేవలందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## బాలసదనం, రక్తసంబంధీకులనుండి పిల్లల దత్తత ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్





కరీంనగర్ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న ఏడు సంవత్సరాల బాలికను హైదరాబాద్ కు చెందిన పిల్లల్ని దంపతులు దత్తత తీసుకున్నారు.కరీంనగర్ అర్బన్ పరిధిలోని గోపాల్ పూర్ కు చెందిన పిల్లలు లేని దంపతులు వారి సమీప బంధువుల నుండి 13 సంవత్సరాల బాబును దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు, బాల సదనాల నుండి దత్తత కోరుకునేవారు జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్దాన పర్వీన్, సిడబ్ల్యుసి మెంబర్లు కళింగ శేఖర్, విజయ్ కుమార్, ఎల్.పి.ఓ రాజు, మిషన్ వాత్సల్య సిబ్బంది తిరుపతి, సాధినేని రమేష్, కవిత, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత..

శంషాబాద్ ఆరాంఘడ్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్న సయ్యద్ సమీర్ (27) అనే యువకుడిని రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుబాష్ చందర్, ఎస్సై అఖిల్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద 570 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సయ్యద్ సమీర్‌ను, గంజాయిని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించినట్లు సీఐ తెలిపారు. మరో కేసులో 340 గ్రాముల గంజాయి పట్టివేత.. గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివేకానందనగర్‌లో గంజాయి అమ్మకాలు జరుపుతున్న పూజారి శవణ్ కుమార్ (30)ని ఎస్టీఎఫ్ డీ టీమ్ సీఐ నాగరాజు సిబ్బంది పట్టుకున్నారు.నిందితుడి వద్ద 340 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడిని, గంజాయిని గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

## 25వ డివిజన్ బిజెపి తరపున నామినేషన్ దాఖలు చేసిన కటకం లోకేష్..

కరీంనగర్ నగరపాలక సంస్థ 25వ డివిజన్ (సుభాష్ నగర్) బిజెపి తరపున కటకం లోకేష్ గురువారం రోజున నామినేషన్ దాఖలు చేశారు.. కరీంనగర్ నగరపాలక సంస్థ 25 డివిజన్ ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలుస్తున్నట్లు కటకం లోకేష్ ఈ సందర్భంగా చెప్పారు.


## మధిర మున్సిపాలిటీ ఎన్నికలలోభట్టి విక్రమార్క గారి ...మార్కు రాజకీయం

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...



అభివృద్ధి మంత్రం తో నిధుల వరదఒక్కసారిగా చల్లబడిన మధిర రాజకీయం గ్రూపులను, వర్గాలను ఒక్కరోజులో కట్టడి చేసిన నేతఅసంతృప్తి వాదులతో కూడా సమావేశాలుఅభివృద్ధి కోరుకునే వారి సూచనలు స్వీకరణఅభివృద్ధికి సహకరించడానికి సిద్ధమైన ప్రజలు, రాజకీయ పార్టీలు , నాయకులు.కష్టపడే వారికి పార్టీకి వెన్నంటు ఉన్నవారికి తప్పక అవకాశాలు గెలుపు గుర్రాలకే సీట్లు సర్వేలు పూర్తియుద్ధభూమిలో దిగిన వారికే ...చైర్మన్ పదవిముందస్తు ఊహాగానాలకు తావు లేదుసీల్డ్ కవర్ లో చైర్మెన్‌అధినాయకుని ఆదేశాలు .. ఆయన మాటే వేదంరిజర్వేషన్లు మేమే మార్చాము, కొంతమందికి సీట్లు రావు, రానివ్వము అని మాట్లాడే వారి నోటి కి తాళంఅభ్యర్థుల కసరత్తులో నాయకత్వం22 స్థానాలు గెలిపించే పూర్తి బాధ్యత అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ గారిదే కంగారులో.... టిఆర్ఎస్

# వరుసగా సినిమాలతో ప్రభాస్ బిజీ









వరుసగా సినిమాలు పూర్తి చేయడంలో ప్రభాస్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాలైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.

# అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం

## తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్



పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ ఎక్స్ లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు. ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.



# యుఫోరియాతో విజయం సాధిస్తా: గుణశేఖర్

కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన యుఫోరియా సినిమాతో ముందుకు వచ్చారు. ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.

# హైప్ క్రియేట్ చేసినా..ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం

## సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్



తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్ ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మంక పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా ముందుగా ఈ చిత్రాన్ని సూపర్ హిట్ అవుతుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ వారిప్పుడు సినిమా హిట్టవ్వాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చాడు.

# బాలీవుడ్‌లో తొలి అడుగు?

'కన్నప్ప' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించింది యువకథానాయిక ప్రీతి ముకుందన్. ఇందులో నెమలి పాత్రలో కనిపించి ఆకట్టుకున్న ఈమె.. ఇప్పుడు బాలీవుడ్‌లో తొలి అడుగు వేయడానికి సన్నద్ధమవుతోన్నట్లు తెలుస్తోంది. హిందీ హీరో కార్తిక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఓ సినిమాలో ప్రీతిని కథానాయికగా ఎంపిక చేసిందట చిత్రబృందం. "ప్రస్తుతం కార్తిక్ ఖాతాలో కబీర్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్న సినిమాతోపాటు.. 'నాగ్జిల్లా' అనే మరో చిత్రం కూడా ఉంది. ఈ రెండింటిలో ఒక సినిమాలో కార్తిక్‌కు జోడీగా కనిపించనుంది ప్రీతి. ప్రస్తుతం ఆమెతో చర్చలు జరుగుతున్నాయి. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంద"ని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరి కార్తిక్ సరసన ప్రీతి కనిపిస్తుందో లేదో తెలుసుకోవాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



# శింబుకి జోడీగా?



గతేడాది 'సన్ ఆఫ్ సర్దార్ 2' అనే ఒక్క సినిమాతోనే సరిపెట్టుకున్న అందాల తార మృణాల్ ఠాకూర్.. ఈ సంవత్సరం వరుస సినిమాలతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఇందులో భాగంగానే ఆమె.. మరో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. శింబు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఎస్‌టీఆర్51' (వర్కింగ్ టైటిల్). 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో కథానాయికగా మృణాల్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. ప్రస్తుతం దీని గురించే చర్చలు జరుగుతున్నాయనీ, అన్నీ సవ్యంగా జరిగితే ఈ సినిమాతోనే మృణాల్ తమిళంలోకి అడుగుపెట్టనుందని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్న ఈ సినిమా షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేసి.. 2027లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు చిత్ర వర్గాలు చెప్పాయి. మరి పాత్రలతోనే గుర్తుండిపోయే మృణాల్.. తమిళంలో ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

## వీరిద్దరినీ ఒకే తెరపై చూడాలని నాకూ ఉంది

రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి నటించనున్న సినిమా ప్రాజెక్టు గురించి దర్శకుడు లోకేశ్ కనగరాజ్ మాట్లాడారని రజనీకాంత్ కుమార్తె, నిర్మాత సౌందర్య రజనీకాంత్ తెలిపారు. 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రదర్శకుడు అభిషాన్ జీవింత్ కథానాయకుడిగా పరిచయమవుతున్న 'విత్ లవ్' ఫిబ్రవరి 6న విడుదల కానున్న సందర్భంగా ప్రమోషన్‌లో భాగంగా కోయంబత్తూర్‌లో ఇటీవల విలేకర్ల సమావేశం నిర్వహించారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన సౌందర్య రజనీకాంత్ మాట్లాడుతూ.. తన తండ్రి రజనీకాంత్, కమల్‌హాసన్‌లను ఒకే తెరపై చూడాలనే ఆసక్తి తనకూ ఉందన్నారు. ఈ చిత్రం గురించి దర్శకుడు లోకేశ్ కనగరాజ్ మాట్లాడారని, మిగతా విషయాలను వెల్లడించలేనని తెలిపారు. 'జన నాయగన్' చిత్రం విడుదలలో సెన్సార్ బోర్డు వైఖరి గురించి లేవనెత్తిన ఓ ప్రశ్నకు స్పందించడానికి ఆమె నిరాకరించారు.

# టిప్పర్ బోల్తా స్వల్ప గాయాలతో తప్పించుకున్న డ్రైవర్

**లక్కిడిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 29**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలశీ జాతీయ రహదారి440పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రోడ్డు పనులకు అవసరమైన కంకరను తీసుకెళ్తున్న టిప్పర్ వాహనం గురువారం ఉదయం దొర్రి చెరువు సమీపంలో బోల్తా పడింది. ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయే ప్రయత్నంలో టిప్పర్ అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో టిప్పర్‌లో ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడగా, పెద్ద ప్రమాదం తప్పినట్లు అయ్యింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.



# సీతానగరంలో వైభవంగా భీష్మ ఏకాదశి



జాలముడిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు



సీతానగరంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారు

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలో భీష్మ ఏకాదశి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని విష్ణు ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.

జాలముడి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం గరుడ వాహన సేవ నిర్వహించారు. అనంతరం స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ అర్చకులు బావవరపు నారాయణచార్యులు ఆధ్వర్యంలో జరిగింది.

ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 1న చక్రస్నానం, శేష వాహన సేవ మరియు చోరసంవాదంతో ముగుస్తాయి అని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి పాటి సత్యనారాయణ తెలిపారు. సీతానగరంమండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో విశేషంగా సహస్రనామ అర్చన కార్యక్రమం అర్చకులు మద్దూరి నాగార్జున శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తుల దర్శనార్థం ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, ప్రసాద వితరణ చేశారు.

# మంత్రి అనగానిని కలిసిన ఎమ్మెల్యే బత్తుల – నియోజకవర్గ సమస్యలపై వినతి



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని కీలకమైన రెవెన్యూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తూ ఆయన వినతిపత్రం సమర్పించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం భూసేకరణకు సంబంధించి ఇంకా 92 మంది రైతులకు అందాల్సిన నష్టపరిహారం పెండింగ్‌లో ఉందని, దానిని వెంటనే విడుదల చేయాలని కోరారు. కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన సుమారు 1,180 ఎకరాల ఈనాం భూములు '22(ఏ)' జాబితాలో ఉండటం వల్ల రైతులు రిజిస్ట్రేషన్లు చేసుకోలేక ఇబ్బంది పడుతున్నారని, ఈ వివాదాన్ని పరిష్కరించాలని విన్నవించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ సర్వేలో దొర్లిన తప్పులను సరిదిద్ది, ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే విన్నపాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# గ్రామ కమిటీల నియామకం త్వరగా పూర్తి చేయాలి: జక్కంపూడి రాజా

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

రాజానగరం నియోజకవర్గంలో గ్రామ కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా డివిజన్ కోఆర్డినేటర్లను ఆదేశించారు. బుధవారం జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన కీలక సూచనలు చేశారు. ప్రతి 5-6 గ్రామాలను కలిపి ఒక డివిజన్‌గా ఏర్పాటు చేసి, ఒక్కో డివిజన్‌కు ఒక ఇంచార్జిని, ఇద్దరు సీనియర్ నాయకులను అబ్జర్వర్లుగా నియమించారు. పార్టీ బలోపేతంలో గ్రామ కమిటీలే కీలకమని, అందరినీ సమన్వయం చేసుకుంటూ కమిటీలు వేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం కోఆర్డినేటర్లకు ఆయా డివిజన్లకు సంబంధించిన కిట్‌లను ఆయన అందజేశారు.



# వెదుళ్ళపల్లి బాలికల జూనియర్ కళాశాల పోస్టర్ ఆవిష్కరణ



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం వెదుళ్ళపల్లిలోని శ్రీ బోల్లి మునియ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ప్లస్) బాలికల జూనియర్ కళాశాల పోస్టర్‌ను ప్రిన్సిపాల్ ఎన్.వి. సత్యనారాయణ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాలలో ఇంగ్లీష్ మీడియంలో MPC మరియు BiPC గ్రూపులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. శ్రీహరిబాబు, కె. నాగేంద్ర, కె. ఝాన్సీ, జి. శ్రీనివాస్, కె. చంద్రశేఖర్, పి. రామదుర్గతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డా. పెద్దింటి రామం సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే బండారు

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, కొత్తపేట, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

గత 15 ఏళ్లుగా 'శ్రీ లలిత దుర్గా జ్యోతిషాలయం' ద్వారా ఉచితంగా జ్యోతిష్య సేవలు అందిస్తున్న డా. పెద్దింటి రామంను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేకంగా అభినందించారు. రామం అందిస్తున్న సేవలను గుర్తించి, లండన్ క్యూ.వీ.సీ సంస్థ ISO గుర్తింపునివ్వడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుబ్బల మూర్తి, చిలకమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొని రామంను సత్కరించారు.



# ఒంటిమిట్టలో ఘనంగాభీష్మ ఏకాదశి వేడుకలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 29 :**

ఒంటిమిట్టలో గురువారం భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.

మహా భారతంలో భీష్మ పితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో పరమపదించిన దినంగా పరిగణించే పవిత్రమైనభీష్మఏకాదశి సందర్భంగా ఒంటిమిట్టలోని చారిత్రక ప్రాధాన్యత గల శ్రీ కోదండరామస్వామి దేవస్థానం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. ఈ పుణ్యదినాన ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, సీతా రామ లక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను పురవీధులలో ఘనంగా ఊరేగించారు.

భీష్మ ఏకాదశి ప్రాముఖ్యత మహాభారత కథనం ప్రకారం,భీష్ముడుశరశయ్యపై ఉండి ఉత్తరాయణంలో ఏకాదశి రోజున శ్రీమన్నారాయణుని ధ్యానిస్తూ పరమపదించాడు. అందువల్ల ఈ దినాన్ని "భీష్మ ఏకాదశి"గా విశేషంగా భావిస్తారు. బిస్మా ఏకాదశి రోజున శ్రీరాముని, శ్రీమన్నారాయణుని ఆరాధిస్తే పాప విమోచనం కలుగుతుందని, ధర్మ నిష్ఠ పెరుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ముఖ్యంగా వైష్ణవ సంప్రదాయంలో ఈ ఏకాదశికి అత్యంత ప్రాధాన్యం ఉంది.

ప్రత్యేక పూజలు సీతా రామ లక్ష్మణుల ఊరేగింపు ఉదయం నుంచే అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు చేశారు. సీతా రామ లక్ష్మణుల ఉత్సవ మూర్తులను పుష్పాలతో, రత్నాభరణాలతో, పట్టు వస్త్రాలతో అద్భుతంగా సింగారించారు. మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ప్రతిష్ఠించి, ఆలయం నుంచి పురవీధుల వైపు ఊరేగింపు ప్రారంభమైంది. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ ఊరేగింపులో భక్తులు హారతులతో స్వామివారిని భక్తితో ఆహ్వానించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. రామనామసంకీర్తనలతో వాతావరణం మార్మోగింది.





# వైభవంగా ఇందుపల్లి శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవం

- పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే యార్లగడ్డ
- దేవుడి విషయంలో రాజకీయాలు వద్దు: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్**

దేవుడిపట్ల , ఆలయాల పట్ల రాజకీయాలు చేయటం హేయం అని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం ఇందుపల్లిలో వెలసిన విఘ్నేశ్వర, దత్తాత్రేయస్వామి సహిత శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవం వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి.

ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని బాబావారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఉత్సవంలాగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.

వంటలకు ప్రసిద్ధి చెందిన ఇందుపల్లి గ్రామానికి చెందిన వారు దేశవిదేశాల నుంచి ఈ వేడుకల కోసం తరలిరావడం విశేషమన్నారు.

ఈ సందర్భంగా తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరును తప్పుపట్టారు. దేవుడు అందరి కంటే గొప్పవాడని, ఆలయాల విషయంలోరాజకీయాలుచేయడంతగదనిసూచించారు.కల్తీ నెయ్యి వాడారని ఆధారాలతో సహా తెలిసినా, తప్పును ఒప్పుకోకుండా సమర్థించుకోవడానికి ప్రయత్నించడం దారుణమన్నారు. వైసీపీ నాయకులు తిరుమలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూభక్తులమనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు.

ప్రతి అంశాన్ని రాజకీయం చేయవద్దని, భక్తి విశ్వాసాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాసరి వెంకట బలవర్ధనరావు, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, గ్రామ టిడిపి అధ్యక్షులు ఉయ్యూరు మురళి, ఏఎంసీ డైరెక్టర్ కొండేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికల్యాణి, పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు, పార్లమెంట్ టీడీపీ కమిటీ ట్రెజరర్ బెజవాడ నాగేశ్వరరావు, పిఏసిఎస్ ఛైర్ పర్సన్ చెరుకుమిల్లి వేణు, డీసీ ఛైర్మన్లు కొమ్మారెడ్డి రాజేష్, తుమ్మల జగదీష్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తుమ్మల లత, పోతినేని రామకృష్ణ, మండల ఐటీడీపీ అధ్యక్షులు పోతినేని బాపయ్య, దాసరి చంటి, కుమ్మరి వెంకటేశ్వరరావు, కొణిజేటి సాంబయ్య, మరడా పాపారావు, పొన్నగంటి బాలకృష్ణ, మేకల కోటేశ్వరరావు, మాయర రమేష్, దోనేపూడి భరత్, గరిమెళ్ళ వరప్రసాద్, అట్లూరి శ్రీనివాసరావు, మొవ్వ వేణుగోపాల్, కొల్లూరు చంద్రకాంత్ మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కల్తీ నెయ్యితో తిరుమల అపవిత్రం: వైసీపీ పతనం ఖాయం - ఎమ్మెల్యే బండారు

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, కొత్తపేట, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వాడి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విమర్శించారు.

సిట్ నివేదికలో నిజాలు బయటపడిన నేపథ్యంలో, గురువారం ఆయన ఆధ్వర్యంలో కొత్తపేటలో భారీ ర్యాలీ నిర్వహించి, శ్రీ హరిహర దేవాలయాన్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలు, పాల పదార్థాలు లేని రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యిని వాడినట్లు సిట్ నివేదిక ద్వారా స్పష్టమైందని, సుమారు 20 కోట్ల లడ్డూలను భక్తులకు పంపిణీ చేసి అపవిత్రం చేశారని ధ్వజమెత్తారు. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో దాదాపు 250 కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. తప్పు జరిగినట్లు ఆధారాలతో సహా బయటపడినా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం సరికాదని, జగన్మోహన్ రెడ్డి భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతర్వేది రథం దహనం, దుర్గమ్మ వెండి సింహాల చోరీ వంటి గత ఘటనలను గుర్తు చేస్తూ.. వైసీపీ హయాంలో దేవాలయాలపై దాడులు నిరంతరం కొనసాగాయని మండిపడ్డారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా తమ తప్పును ఒప్పుకొని పశ్చాత్తాపం చెందాలని, లేనిపక్షంలో ఆ దేవదేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదని ఎమ్మెల్యే హెచ్చరించారు.



# ఫిబ్రవరి 1న వివేకానంద ఆరోగ్య కేంద్రం స్వర్ణోత్సవం

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

బొమ్మూరులోని శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 10 గంటలకు కేంద్ర ఆవరణలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్రం అధ్యక్షుడు పతివాడ రామరాజు, ఆర్.ఎస్.ఎస్ ప్రతినిధి ఓలేటి సత్యనారాయణ వివరాలు వెల్లడించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.ఎస్.ఎస్ అఖిల భారతీయ సహ సర్ కార్యవాహ ముకుంద సి.ఆర్ విచ్చేస్తారని తెలిపారు. 1975లో కుష్టు వ్యాధిగ్రస్తుల సేవే లక్ష్యంగా ప్రారంభమైన ఈ కేంద్రం, నేడు బహుముఖ సేవా సంస్థగా ఎదిగిందని, ఇక్కడ వైద్య సేవలతో పాటు సూర్య దేవాలయం, గోశాల, క్రీడా మైదానం, వ్యవసాయ క్షేత్రం ఉన్నాయి. ప్రస్తుతం 40 మంది రోగులు, 10 మంది వృద్ధులు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. రాబోయే రోజుల్లో ఔషధ మొక్కల పెంపకం, మరిన్ని సేవా కార్యక్రమాలతో కేంద్రాన్ని విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ వేడుకను విజయవంతం చేయాలని వారు కోరారు.



# తిరుమల లడ్డూ కల్తీ మహాపాపమే వైకాపా పతనానికి కారణం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

వైకాపా హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జరిగిన కల్తీ వ్యవహారంపై సిట్ నివేదికతో వాస్తవాలు బయటపడ్డాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. శనివారం ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కూటమి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఐదేళ్లలో కొనుగోలు చేసిన 1.61 కోట్ల కిలోల నెయ్యిలో, సుమారు 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యి అని, దీనితోనే 20 కోట్ల లడ్డూలు తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఎమ్మెల్యే ఆరోపించారు. అనుభవం లేని కంపెనీలకు టెండర్లు కట్టబెట్టి రూ.235 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని, ఒక సాధారణ ఉద్యోగి ఖాతాలోకి కోట్లాది రూపాయలు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు.

తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన ఆరోపణలే నేడు సిట్ దర్యాప్తులో నిజాలని తేలాయని, ఇది తెలుగుదేశం పార్టీ నైతిక విజయమని పేర్కొన్నారు. తప్పు చేయలేదని చెబుతున్న వైకాపా నేతలు ముందస్తుబెయిల్‌కోసం ఎందుకు ప్రయత్నిస్తున్నారని, కోర్టు నుంచి స్టే ఎందుకు తెచ్చుకున్నారని నిలదీశారు. "స్వామివారి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారికి ప్రాయశ్చిత్తం ఉండదని, ఈ మహాపాపమే వైకాపాను పాతాళానికి తొక్కిందని" ఎమ్మెల్యే శ్రీనివాస్ విమర్శించారు.



## అక్రమ వసూళ్లు వైసీపీ వారివి.. నిందలు మాపై నా? : మజ్జి రాంబాబు



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

నగరంలోని వైసీపీ మద్యం వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా అన్ని బ్రాండ్లపై రూ. 10 అదనంగా వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు ఆరోపించారు. గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కొన్ని బ్రాండ్లపై మాత్రమే రూ. 10 వసూలుకు అనుమతిస్తే, వైసీపీ వ్యాపారులు అన్నింటిపై అక్రమంగా వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఏఐ టెక్నాలజీ, ఫేక్ ఆడియోలతో టీడీపీ నాయకుల ప్రతిష్టను దెబ్బతీసేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కమీషన్ తగ్గడం, లైసెన్స్ ఫీజులు భారీగా ఉండటంతో వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయారని, ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవోతో కొంత ఉపశమనం కలిగిందని తెలిపారు. తప్పులు చేస్తూ ఎమ్మెల్యేను, టీడీపీ నేతలను లక్ష్యంగా చేసుకోవడం వైసీపీ నేతలకే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కిలపర్తి శ్రీనివాసు, కొల్లి బుజ్జి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయ అభివృద్ధికి దశలవారీ ప్రణాళిక: ఎమ్మెల్యే గోరంట్ల



**తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా దశలవారీ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.
గురువారం విశ్వవిద్యాలయ ఆవరణలో మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం, సంగీత, నృత్య విభాగాలను ఉపకులపతి డా. డి. మునిరత్నం నాయుడుతో కలిసి ఆయన ప్రారంభించారు. వర్సిటీ అంతర్గత రహదారుల కోసం ఇప్పటికే రూ.75 లక్షలు మంజూరు చేశామని, అదనంగా మరో రూ.50 లక్షలు సమకూరుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పారిశ్రామిక సంస్థల నుండి CSR నిధుల సమీకరణ ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. మాతృభాషలోనే ప్రాథమిక విద్య అందాలని, తెలుగు భాషా పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. వర్సిటీ పునరుద్ధరణకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వర్సిటీ పూర్తిస్థాయి అభివృద్ధికి రూ.100 కోట్లు అవసరమని వీసీ మునిరత్నం నాయుడు తెలిపారు. ప్రస్తుతానికి రూ.9.40 కోట్ల నిధుల విడుదలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, పరిపాలన భవనం, గ్రంథాలయం సహా 10 శాశ్వత భవనాల నిర్మాణం అత్యవసరమని ఆయన వివరించారు.
ఈ కార్యక్రమంలో పీఠాధిపతులు ఎం. శ్రీనివాస్, రవి బాలకృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రావు, నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ బలోపేతమే లక్ష్యం: కొత్తపేటలో సంస్థాగత సమావేశం






**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, కొత్తపేట, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో కారుమూరి సునీల్, యనమల నాగర్జున యాదవ్, జక్కంపూడి విజయలక్ష్మి, చింతా అనురాధ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, కమిటీల నిర్మాణం తర్వాత కార్యకర్తలందరికీ ఐడీ కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని చిర్ల జగ్గిరెడ్డి హామీ ఇచ్చారు. పార్టీ వ్యవస్థను పటిష్టం చేసి, భవిష్యత్ సవాళ్లకు సిద్ధం కావాలని నేతలు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూపై అసత్య ప్రచారానికి చెక్: చిర్ల జగ్గిరెడ్డి



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, కొత్తపేట, జనవరి 29, జనసముద్రం న్యూస్:**

తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందంటూ కూటమి ప్రభుత్వం చేసిన ఆరోపణలు అవాస్తవాలని సీబీఐ స్పష్టం చేయడంతో సత్యం గెలిచిందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. లడ్డూలో జంతు కొవ్వు లేదని తేలడంపై హర్షం వ్యక్తం చేస్తూ, రావులపాలెం వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, 50 కొబ్బరికాయలు కొట్టారు. రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ భక్తుల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆడుకుందని జగ్గిరెడ్డి విమర్శించారు. లడ్డూలో ఎటువంటి జంతు సంబంధిత పదార్థాలు లేవని సీబీఐ తేల్చి చెప్పడం ప్రభుత్వానికి చెంపపెట్టు అని ఆయన అన్నారు. ఆధారాలు లేని ఆరోపణలతో తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం విఫలమైందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కారుమూరి సునీల్, యనమల నాగర్జున యాదవ్, జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎంపీలు బెల్లాన చంద్రశేఖర్, చింతా అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీపై యనమల దివ్య ధ్వజం



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, తుని, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

ప్రభుత్వ విప్ శ్రీమతి యనమల దివ్య తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై వైకాపా ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైకాపా హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడినట్లు సిట్ దర్యాప్తులో తేలిందని, చార్జ్ షీట్ ద్వారా ఈ దందా బట్టబయలైందని ఆమె పేర్కొన్నారు. పరమ పవిత్రమైన ప్రసాదంలో రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యిని కలిపి భక్తుల మనోభావాలను వైకాపా నేతలు దెబ్బతీశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో దాదాపు 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20 కోట్లకు పైగా లడ్డూలను తయారు చేయించారని ఆమె ఆరోపించారు. వైకాపా నేతల పాపాల నుంచి దేవాలయాలను విముక్తి చేయాలని పిలుపునిస్తూ తొండంగి మండలం ఏవీ నగరంలో ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పేరాబత్తుల రాజశేఖర్ ఇతర నేతలతో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం మహిళలతో కలిసి ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి కేసులో వై వి సుబ్బారెడ్డిని ముద్దాయిగా చేర్చాలి -రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య.



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 29:**

కల్తీ నెయ్యి కేసులో వై వి సుబ్బారెడ్డి నీ ముద్దాయిగా చేర్చాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య సిబిఐ సీట్ కు విజ్ఞప్తి చేశారు కల్తీ నెయ్యి కేసు పై నడుస్తున్న అసత్య ప్రచారం గురించి గురువారం ఒంటిమిట్టలో విలేకరులతో
కొమరావెంకట నరసయ్య మాట్లాడుతూ,
టిటిడి బోర్డు చైర్మన్గా వైవి సుబ్బారెడ్డి హయంలో జరిగిన కల్తీ నెయ్యి కేసులో వై వి సుబ్బారెడ్డిని ముద్దాయిగా చేర్చాలని ఈ కేసును విచారిస్తున్న సిబిఐ సిట్ కు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ సీట్ దర్యాప్తులో భయంకరమైన నిజాలు వెల్లడైనకూడా జగన్ రెడ్డి, అతని అనుచరులు ఏమాత్రం సంకోచం , సిగ్గు యగ్గు , దైవభీతి అనేది లేకుండా ఇంకా అసత్యాలను ప్రజలకు చెప్పి నమ్మించాలని చూడడం చాలా హాస్యాస్పదం. బోలె బాబా డైరీ నుండి 60 లక్షల కేజీల పామాయిల్ లో రసాయన మిశ్రమాలు కలిపి కోట్లాది కల్తీ లడ్డు లను తయారు చేసి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బ తీసిన విషయం పూసకొచ్చినట్టుగా సీబీఐ సీట్ నిర్ధారించిందన్నారు. అయినా కూడా ఇంకా వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకో లేదన్నారు. బోలె బాబా డైరీ కి ఆవు పాలు సరఫరా కాలేదనే విషయాన్ని సిట్ కుండబద్దలు కొట్టి, అక్కడ నెయ్యి తయారు కాలేదని నివేదించిన కూడా వైసీపీ గ్యాంగ్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటీల ప్రచారం మానుకోకపోవడం ఆశ్చర్యకరం. వై వి సుబ్బారెడ్డి పిఎ అకౌంట్లో అక్రమంగా నమోదైన కోట్లాది రూపాయల అక్రమ నెయ్యి సొమ్ము ఎవరికి వెళ్ళిందో విచారణలో బహిర్గతం కావడం జరిగింది అన్నారు. కల్తీ నెయ్యి కేసులో గతంలో ప్రధాన పాత్ర వహించిన ముద్దాయిలు కచ్చితంగా కలియుగ వైకుంఠ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆగ్రహానికి గురికాక తప్పదని వారికి శిక్ష పడక తప్పదని ఆయన అన్నారు. కోట్లాదిమంది వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మనోభావాలు దెబ్బతీయకుండా ఉండేందుకుగాను వెంటనే సిబిఐ సిట్ ఈ కుంభకోణం జరిగిన సమయంలో చైర్మన్గా ఉన్నా వైవి సుబ్బారెడ్డిని ముద్దాయిగా చేర్చాలని ఆయన సిట్ కు విజ్ఞప్తి చేశారు.

## అడగ్గానే నేనున్నానంటూ అభయమిచ్చారు.

**- రెండు రోజుల్లోనే దివ్యంగుని అవసరం తీర్చారు.**
**- ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో రెడ్డిగూడెంలో దివ్యంగునికి ట్రై సైకిల్ అందజేత.**





**మైలవరం జనవరి 29: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఆపన్నులకు అండగా నిలుస్తున్నారు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్. నాకు ట్రై సైకిల్ కావాలని అడిగిన రోజుల వ్యవధిలోనే దివ్యంగుని అవసరం తీర్చారు. వివరాలు ఇలా ఉన్నాయి.
రెడ్డిగూడెంలో ఈ నెల 27న మంగళవారం మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన మల్లాది కార్తీక్ అనే దివ్యంగుడిని గుర్తించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ,ఆయన్ని పలుకరించగా తన అవసరం గురించి ఎమ్మెల్యే కేపి తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ,తక్షణమే అతనికి ట్రై సైకిల్ ఇవ్వాలని ఆదేశించారు.
ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్. అదేశాలతో కదిలిన కూటమి నేతలు, అధికార యంత్రాంగం రెండు రోజుల్లోనే అతనికి రూ.70 వేలు విలువైన మూడు చక్రాల ఎలక్ట్రిక్ సైకిలును అందజేశారు. స్థానిక నాయకులు గురువారం మల్లాది కార్తీక్ కు ట్రై సైకిల్ అందజేయగా, అతని ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తన అవసరం తీర్చిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ,కూటమి నేతలకు కార్తీక్ కృతజ్ఞతలు తెలిపాడు.

## కోరుకొండ ఆలయంలో 'శుద్ధి' పూజలు: బొడ్డు వెంకటరమణ చౌదరి





**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో జరిగిన అపచారాలకు నిరసనగా, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో శుద్ధి కార్యక్రమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ వైకాపా పాలనలో రసాయనాలతో కలిపిన నెయ్యిని ప్రసాద తయారీకి వాడి భక్తుల విశ్వాసాలతో చెలగాటమాడారని, ఈ కుంభకోణం సిట్ దర్యాప్తులో తేలిందని విమర్శించారు. పవిత్రమైన ప్రసాద వ్యవస్థను అడ్డం పెట్టుకుని కోట్లాది రూపాయల నిధులను దోచుకున్నారని మండిపడ్డారు.
తప్పు చేసిన వారు వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరమైన శిక్ష తప్పదని హెచ్చరించారు. తిరుమలతో పాటు రాష్ట్రంలోని అన్ని దేవాలయాల పవిత్రతను కాపాడేందుకు తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

## కందుకూరి ఆశయాలకు తూట్లు పొడిస్తే ఊరుకోం: ఎస్.ఎఫ్.ఐ



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల ఆస్తులను అన్యాక్రాంతం చేయాలని చూస్తే సహించేది లేదని ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు పి. రామ్మోహన్ హెచ్చరించారు. గురువారం ఆయన కళాశాలను సందర్శించి విద్యార్థినుల పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాలు ఉన్నప్పటికీ, హితకారిణి సమాజం పాలకమండలి హాస్టల్‌ను కళాశాలకు అప్పగించకుండా స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని మండిపడ్డారు.
జీవో నెంబర్ 42 ప్రకారం కందుకూరి విద్యాసంస్థల ఆస్తులు ప్రభుత్వానికి చెందుతాయని, కానీ స్థానిక ప్రముఖులు, ఎండోమెంట్ అధికారులు వాటిని కాజేయాలని చూస్తున్నారని ఆరోపించారు.
శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థినులపై పోలీసులు నిర్బంధం విధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నగరంలో గంజాయి, అశ్లీల నృత్యాలను అరికట్టలేని పోలీసులు విద్యార్థులపై ప్రతాపం చూపడం దారుణమన్నారు. కందుకూరి ఆస్తుల రక్షణ కోసం నేడు ప్రజా, విద్యార్థి, దళిత సంఘాలు మరియు రాజకీయ పార్టీలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు వై. భాస్కర్, ఎన్. రాజా, జ్యోతిర్మయి, కనక, శివ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ & కో మీకు 2.0 కాదు.. తేడా వస్తే మా ప్రభుత్వం 7.0 చూపిస్తుంది : ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరిక



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి,, జనవరి 29;**

తిరుపతి దేవస్థానంలో పవిత్రమైన లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడటం భక్తుల మనోభావాలపై జరిగిన దాడి అని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...
తిరుమల లడ్డు కేవలం ప్రసాదం కాదని, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇది రాజకీయ అంశం కాదని, ఆహార భద్రతతో పాటు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు సంబంధించిన అత్యంత సున్నితమైన విషయం అని స్పష్టం చేశారు.
ఈ వ్యవహారం పై సిట్ స్వతంత్రంగా,
నిష్పక్షపాతంగా విచారణ జరిపిందని తెలిపారు. సిట్ నివేదికలో వైఎస్ఆర్సీపీ పార్టీలోని పెద్దల హస్తం ఉన్నట్టు తేలిందని ఆరోపించారు. కల్తీ నెయ్యి వ్యవహారానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కల్తీ నెయ్యి సృష్టికర్త జగన్మోహన్ రెడ్డేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వై.వి. సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హయాంలో తిరుపతిలో జరిగిన పరిణామాలపై ప్రశ్నలు లేవనెత్తారు. గత వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు ఎక్కువ జరిగాయని ఆరోపించారు.
హిందువుల ఆచారాలను, మనోభావాలను వైసీపీ ప్రభుత్వం అపహాస్యం చేసిందని విమర్శించారు.
తిరుమల పరకామణిలో దొంగతనం జరిగితే "పది నోట్లే కదా" అన్నట్టుగా స్పందించడం పవిత్రతపై నిర్లక్ష్యాన్ని చూపుతుందని వ్యాఖ్యానించారు.
ప్రపంచ ప్రఖ్యాత తిరుమల దేవస్థానం ప్రతిష్టను గత వైసీపీ ప్రభుత్వం అప్రతిష్ట పాలు చేసిందని అన్నారు. జగన్ "2.0 చూపిస్తా" అంటాడని, కానీ ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసి పెట్టుబడులు రాకుండా చేసిన వ్యక్తి ఆయనేనని విమర్శించారు.
గత వైసీపీ పాలనలో అప్పులు పెరిగాయని, ఒక్క పరిశ్రమ కూడా ఏపీ కి రాలేదని అన్నారు. వైసీపీ పార్టీ శవ రాజకీయాలు చేయడంలో
ముందుంటుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కల్తీ మద్యం, గంజాయి వల్ల యువత పెడదారి పట్టి ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు, ఐటి, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ రాష్ట్ర అభివృద్ధిని వైసీపీ పార్టీ వారు ఎంత ప్రయత్నించినా ఆపలేరని స్పష్టం చేశారు. గత వైసీపీ హయాంలో జరిగిన ప్రతి అవినీతిని వెలికి తీసి నేరస్తులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడం తమ ప్రభుత్వం యొక్క ధ్యేయమని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

# పిన్నెల్లి సోదరులకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని ప్రత్యేక పూజలు నిర్వహణ.

## విజయపురిసౌత్ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు శివాలయంలో ప్రత్యేక పూజలు.

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,జనవరి 29:**
మాచర్ల మండలంలోని విజయపురిసౌత్ గ్రామంలో మాచర్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి అలాగే సోదరుడు వెంకటరామిరెడ్డికి త్వరగా బెయిల్ మంజూరు అయి జైలు నుండి బయటకు రావాలని వైస్సార్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక శివాలయం లో అర్చకులు జునుతుల నరసింహామూర్తి అర్చకులు చేత ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మా ప్రియతమా నాయకులు అయినా పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి సోదరుడు అయినా వెంకటరామిరెడ్డిని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా అక్రమ కేసు పెట్టి జైల్లో నిర్బంధించి 50 రోజులు అయింది. జైలు నిర్బంధనం నుంచి త్వరగా బయటికి రావాలని ఇద్దరికీ త్వరగా బెయిల్





మంజూరు కావాలని త్వరగా వారు నిర్దోషులుగా బయటకు రావాలని విజయపురిసౌత్ వైస్సార్సీపీ పార్టీ శ్రేణులు అందరు కలసి మా నాయకులు కోసం ప్రత్యేకంగా పూజలు చేయించాము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంగిరాల రామిరెడ్డి, సంతావరపు లక్ష్మీనారాయణ, లాక వెంకటరమణ, అరంపల్లి సునీల్, సుమన్, మట్టపల్లి బ్రహ్మం, యేరువా కృష్ణరెడ్డి, బీర్నిడి రమేష్, షేక్ ఇస్మాయిల్, ముసలయ్య, మల్లి శ్రీను,సిహెచ్. భూలోక, షేక్ మస్తాన్, ఆపాలస్వామి,మురళికృష్ణ, పి.కేశవ,బి. ఫణి, జుబేర్,ఇ.మణి హరినాయక్ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు, నాయకుల అభిమానులు పాల్గొన్నారు.

# పట్టణంలోని ముఖ్య రహదారుల్లో ఎన్క్రోచ్మెంట్లను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలి

- మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి.
- ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 29:**
మదనపల్లి పట్టణంలోని ముఖ్య రహదారుల్లో ఎన్క్రోచ్మెంట్లను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.

మదనపల్లి లో పెరుగుతున్న వాహన రద్దీని నియంత్రించి ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి పోలీస్ మరియు ఇతర అధికారులతో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ మార్గాల ప్రతిపాదన, బస్ స్టాండ్ల మార్పు, ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలు,ఇప్పటికే ఉన్న ట్రాఫిక్ పరిస్థితులు, ప్రతిపాదిత ప్రత్యామ్నాయ మార్గాలు (మళ్లింపులు), బస్ రూట్లు, పార్కింగ్ సమస్యలు, ఎన్క్రోచ్మెంట్లు, వన్-వే విధానం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రం మదనపల్లెకు మారడంతో వాహనాల మరియు పాదచారుల రాకపోకలు గణనీయంగా పెరిగాయని, ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, ప్రభుత్వ సంస్థలు మరియు వాణిజ్య కేంద్రాలు కేంద్రీకృతమై ఉండటం వల్ల రోడ్డు స్థలానికి డిమాండ్ పెరిగిందని, చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రధాన వాణిజ్య కేంద్రంగా, మదనపల్లి పట్టణం



రవాణా వాహనాలు మరియు రోజువారీ ప్రయాణికుల వాహనాలు అధికంగా వస్తుంటాయని, దీనికనుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ మరియు రోడ్డు భద్రతా సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని తెలిపారు. పట్టణంలో ఫుట్‌పాత్‌లపై వీధి వ్యాపారాలు, నియంత్రణ లేని పార్కింగ్ మరియు ఆక్రమణలు తొలగించే విధంగా చూడాలని ఆదేశించారు

మదనపల్లి పట్టణంలో పాఠశాలలు మరియు కాలేజీలు దూర ప్రాంత ఉద్యోగస్తులు, వివిధ రకాల పనులపై ప్రజల ప్రయాణం కారణంగా ట్రాఫిక్ అధికంగా ఉంటుందని, ఉదయం 8:30 నుండి 10:30 వరకు చాలా ఎక్కువ గాను, ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 అధికం గాను, సాయంత్రం 4:30 నుండి రాత్రి 7:30 చాలా ఎక్కువగాను, రాత్రి 7:30 నుండి రాత్రి 10:00 వరకు మధ్యస్థంగాను, 10:00 గంటల నుండి తక్కువగాను, భారీ ట్రక్కుల కదలికలు జరుగుతుంటాయని అధికారులు తెలిపారు.

బెంగళూరు రోడ్డు నెహ్రూ స్కూల్ నుండి సొసైటీ కాలనీ ద్వారా ఎన్టీఆర్ సర్కిల్ వరకు వాహనాలను మళ్లించేందుకు ముఖ్య రహదారుల్లో ఎన్క్రోచ్మెంట్లను, విద్యుత్ స్తంభాలు, తీగలు గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు చేపట్టే విధంగా చూడాలని మున్సిపాలిటీ, రెవిన్యూ, విద్యుత్తు, ఆర్టీసీ, పోలీస్ శాఖలకు సమన్వయం చేసుకొని త్వరితగతిన పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. చిత్తూరు బస్టాండ్ ను పుంగనూరురోడ్ లోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించి వాటి సాధ్యసాధ్యాలను పరిశీలించాలని, ఆర్టీసీ బస్టాండ్ నుండి కడప, అనంతపురం వైపుకు వెళ్లే వాహనాలను రద్దీ వేళల్లో పట్టణంలోకి అనుమతించకుండా చౌడేశ్వరి కళ్యాణ మండపం నుండి రామారావు కాలనీ గొల్లపల్లి క్రాస్ మీదుగా వెళ్లే విధంగా చూడాలని, మల్లికార్జున సర్కిల్ నుండి బెంగళూరు బస్టాండ్ వరకు ఎం ఎస్ ఆర్ థియేటర్ రోడ్డు ద్వారా, చిత్తూరు బస్ స్టాండ్ నుండి చంబకూర్ రోడ్డు వయా హిందుస్థాన్ పెట్రోలియం గ్యాస్ ఆఫీస్ వరకు, శ్రీ మంజునాథ టెంపుల్ నుండి వయా కలెక్టరేట్ మీదుగా చిత్తూరు బస్టాండ్ కు వన్-వే గాను, నో పార్కింగ్ జోన్‌లుగా జువీ రోడ్, బెంగళూరు బస్ స్టాండ్, సొసైటీ కాలనీ మూడు ప్రదేశాలన గుర్తించడం జరిగిందని వాటిని అమలు చేసే విధంగా సాధ్య సాధ్యాలను పరిశీలించాలని అధికారులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి,మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్టీసీ డిఎం,ట్రాఫిక్ సిఐ, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి, సమాన పనికి సమాన వేతనం చేయాలి

- 2025 విద్యుత్ చట్ట సవరణ బిల్లుని ఉపసంహరించుకోవాలి
- 8గంటల పని దినాన్ని కొనసాగించాలి
- ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయండి
- ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జనవరి 29;**
పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజారైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12వ




తేదీన దేశవ్యాప్తంగా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రైతాంగానికి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని, కార్మిక చట్టాన్ని రద్దు చేశారని ఉద్యోగ భద్రత లేదని సమాన పనికి సమాన వేతనం చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెనుజయప్రదంచేయాలనిఆయనపిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య,సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, సిపిఐ మండల కార్యదర్శి రోడ్ల అంజిరెడ్డి, ఏఐటియూసి ముసలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల రక్షణలో అలసట వద్దు, ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు: అన్నమయ్య జిల్లా ఎస్పీ .

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 29:**
అన్నమయ్య జిల్లా పోలీస్ యంత్రాంగం సిబ్బంది సంక్షేమం దిశగా మరో ముందడుగు వేసింది. అహోరాత్రులు ప్రజల రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం శ్రమిస్తున్న పోలీసుల ఆరోగ్యంపై జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఎస్పీ గారి ఆదేశాల మేరకు, ఏఆర్ మొబిలైజేషన్ సందర్భంగా ఈరోజు రాయచోటి ఏరియా ఆసుపత్రిలో ఏఆర్ పోలీసులకు సమగ్ర ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు సిబ్బందికి భరోసానిస్తూ కీలక సూచనలు చేశారు. "పోలీసు వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నది. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ విధి నిర్వహణలో నిమగ్నమయ్యే సిబ్బందికి శారీరక దృఢత్వం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మెడికల్ చెకప్ చేయించుకోవాలి. మీ ఆరోగ్యం బాగున్నప్పుడే మీరు మీ కుటుంబానికి, సమాజానికి మెరుగైన సేవలు అందించగలరు. చిన్నపాటి అనారోగ్య సమస్యలను ప్రారంభంలోనే గుర్తిస్తేనే పెను





ముప్పుల నుండి తప్పించుకోవచ్చు" అని ఎస్పీ గారు పిలుపునిచ్చారు.

ఈ వైద్య శిబిరాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. లక్ష్మీప్రసా తో కలిసి ఏఆర్ డీఎస్పీ శ్రీ డి. ఏడుకొండల రెడ్డి గారు దగ్గరుండి పర్యవేక్షించారు. ఎస్పీ సంకల్పం మేరకు ప్రతి పోలీస్ అధికారి 'హెల్త్ ప్రొఫైల్'ను ట్రాక్ చేస్తున్నామని, విధి నిర్వహణలో అలసత్వానికి తావులేకుండా సిబ్బందిని మానసికంగా, శారీరకముగా సిద్ధం చేస్తున్నామని డీఎస్పీ గారు తెలిపారు.

ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పోలీసులకు, ఎక్స్-రే, ఈసీజీ, రక్త మరియు మూత్ర పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతి సిబ్బందికి వారి ఆరోగ్య స్థితిగతులపై పూర్తి స్థాయి నివేదికను అందజేసి, తగిన జాగ్రత్తలు సూచించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ రామరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వి.జె. రామకృష్ణ, ఆర్ఎస్ఐ జి.రవి, వైద్య సిబ్బంది మరియు రాయచోటి హెడ్ క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామన్న గూడెం రోడ్డు పనులు ప్రారంభం

**తాడేపల్లిగూడెం: (జన సముద్రం న్యూస్):**
తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెద తాడేపల్లి గ్రామం నుంచి రామన్నగూడెం వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలమైన రోడ్డును వెయ్యాలని ఎమ్మెల్యే దృష్టికి కూటమి నాయకులు తీసుకెళ్లారు వెంటనే స్పందించిన బొలిశెట్టి ఈ రోడ్డును శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చొరవతో పునర్ నిర్మిస్తున్నారు. గతంలో 11 అడుగులు ఉన్న



ఈ రోడ్డును దళిత పేటలో 18 అడుగులమేర విస్తరించి సీసీ రోడ్డు, బీటీ రోడ్డు నిర్మించేందుకు పనులు ప్రారంభించడంతో పెద తాడేపల్లి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రోడ్డులో ప్రయాణించడం నరకంగా మారిందని గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నాయకులు పట్టించుకోకపోవడంతో ఎన్నో అవస్థలు పడ్డామని గ్రామస్తులు తెలిపారు.ఈ సమస్య ను ఎమ్మెల్యే కు తెలిపిన వెంటనే ఆయన స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టిన సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నాగిరెడ్డి ఆశయ సాధనకు అడుగులు పడుతున్నాయ్.. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి






**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి, జనవరి 29;**
పల్నాటి ప్రజా నాయకుడు, దార్శనికులు, మాజీ శాసన సభ్యులు స్వర్గీయ జూలకంటి నాగిరెడ్డి ఆశయాల సాధనకు అడుగులు పడుతున్నాయని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు.

గురువారం మండల కేంద్రంలో జరిగిన దివంగత నాగిరెడ్డి వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని, విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు పాటుబడిన వ్యక్తి తన తండ్రి జూలకంటి నాగిరెడ్డి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పాస్ పోర్ట్ పోయింది దయ చేసి ఇవ్వగలరు

**జనసముద్రం న్యూస్,జ్ఞానపురం,విశాఖపట్నం,జనవరి30,**
జ్ఞానాపురం, కంచర పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జ్ఞానాపురం నికోలస్ వీధిలో34-7-8డోర్ నంబర్ గల ఇంటిలో నివసించే తేలు ప్రకాష్ అనే వ్యక్తి తాను జ్ఞానాపురం ప్రాంతం నుంచి కంచర పాలెం ప్రాంతానికి ఆటో లో ప్రయాణం చేస్తుండగా పాస్పోర్ట్ పోగొట్టుకున్నట్లుగా చెబుతున్నారు,, కాబట్టి ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి కంచర పాలెం పోలీస్ స్టేషన్ వారికి ఇవ్వాలని మనవి చేసుకుంటున్నారు,,

# బొబ్బిలంకలో ఇంటి పన్ను వసూళ్ల ప్రత్యేక డ్రైవ్

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం బొబ్బిలంకలో ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఫిబ్రవరి 15ను పన్ను చెల్లింపుకు చివరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో ఈవోపిఅర్డి మూర్తి అధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. సచివాలయ సిబ్బంది పాల్గొని, మొత్తం 34 పద్దుల ద్వారా 31,661 రూపాయల పన్నును వసూలు చేశారు. బకాయి ఉన్నవారు నిర్ణీత గడువులోగా పన్నులు చెల్లించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలంక సెక్రటరీ సి హెచ్ భారతి, సెక్రటరీలు హేమంత్, సురేఖ, విఆర్వో, విఆర్‌ఏ, ఏఎన్ఎమ్ తదితరులు పాల్గొన్నారు.






# పెద్దాయన జూలకంటి నాగిరెడ్డి కి ఘన నివాళులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 29;**
గురజాల, మాచర్ల, నియోజకవర్గాల మాజీ శాసనసభ్యులు జూలకంటి నాగిరెడ్డి కి వర్ధంతి సందర్భంగా మాచర్ల పట్టణం లోని లబ్బర్స్ కాలనీ లో మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారికి పండ్లు, బ్రెడ్,అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, 25వ వార్డు ఇంఛార్జ్ దొడ్డా చందు, అన్వర్ బాషా, మంజుల వెంకటేశ్వర్లు, షేక్ జానీ భాష, మంజుల అంజి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములకలచెరువు మాజీ మార్కెట్ చైర్మన్ పై జనసేన నేతల దాడి

**జనసముద్రం న్యూస్,మదనపల్లి, 29 జనవరి :-**
అన్నమయ్య జిల్లా, మదనపల్లె లో ములకలచెరువు మాజీ మార్కెట్ చైర్మన్ ఎం.ఎన్ చంద్రశేఖర రెడ్డి పై జనసేన నేత ఏపీ ఐఐసి డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ దాడి చేశారు. గురువారం మదనపల్లి లో జరిగిన ఘటనపై బాధితుడు టూ టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్దతిప్ప సముద్రం మండలం, బూర్లపల్లికి చెందిన ములకలచెరువుమాజీ మార్కెట్ చైర్మన్, తంబళ్లపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి గురువారం సొంత పని మీద మదనపల్లి కు వచ్చాడు. స్థానిక గొల్లపల్లి రింగ్ రోడ్డు సమీపంలోని ఓ హోటల్ ను నిర్వహిస్తున్న జనసేన నాయకులు మైఫోర్స్ మహేష్, ఉమేష్ ల హోటల్ వద్ద రోడ్డు పక్కన జనసేన నేతల కారు పక్కనే చంద్రశేఖర్ రెడ్డి తన కారు నిలపాడు. అక్కడి లాడ్జికి వెళ్లి వచ్చేలోపే కారు చక్రాలకు లాక్ వేయడంతో బాదితుడు నీలాదీశాడు. దీంతో రెచ్చిపోయిన జనసేన నేతలు గొడవచేసి అంతటితో ఆగకుండా ఎం ఎం చంద్రశేఖర్ రెడ్డి పై విచక్షణారతంగా దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించారు. ఘటనపై స్థానిక టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసి జిల్లా ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.



# నిందితుడికి 10 నెలలు జైలు శిక్ష

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి29**
చింతలపూడి మండలం ఎర్రంపల్లి గ్రామంలో గత సంవత్సరం అయ్యప్ప స్వామి గుడిలో తలుపులు ,హుండీ పగులకొట్టి నగదు అపహరణ కేసు కు సంబంధించి చింతలపూడి సీఐ టి.క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి హుండీ పగలగొట్టిన నిందితుడు పి.సలార్ ఖాన్ ను అరెస్టు చేసి గురువారం చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో విచారణ అనంతరం గౌరవ న్యాయమూర్తి సిహెచ్ మధుబాబు నిందితుడికి 10 నెలలు జైలు శిక్ష విధించినట్లు చింతలపూడి ఎస్సై కె.సతీష్ కుమార్ తెలిపారు. కోర్టులో విచారణకు ప్రాసిక్యూషన్ తరపున ఏపీపి జై విజయలక్ష్మి వాదనలు వినిపించగా, చింతలపూడి కోర్ట్ కానిస్టేబుల్ ఎంకే భగవాన్ సాక్ష్యాలను హాజరు పరిచారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# రామాయణం భావి తరాలకు మార్గ నిర్దేశం, అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీక విశ్వహిందూ పరిషత్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి,29**

, లక్కిరెడ్డి పల్లి మండలం చౌటపల్లి గ్రామం నందు గల ఏపీ మోడల్ స్కూల్ లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రామాయణ పోటీ పరీక్షలలో పాల్గొన్న వారికి విశ్వహిందూ పరిషత్ తరపున సర్టిఫికేట్ లు అందించటం జరిగింది.
ఈ రామాయణ పోటీ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థుల సంఖ్య : 41. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో రామాయణ పఠనం చేశారు. అదే స్ఫూర్తితో పరీక్షలలో పాల్గొని ఉత్తీర్ణత సాధించారు.
అందరు విద్యార్థులు చక్కగా చదువుకుని రామాయణ ఇతిహాసాన్ని అర్థం చేసుకొని, గుర్తుంచుకొని ఎంతో ఉత్సాహంతో పరీక్షలలో పాల్గొన్నారు.
ఇందులో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి విశ్వహిందూ పరిషత్ తరపున సర్టిఫికెట్ జారీచేసి ఒక చిన్న బహుమతి ఇవ్వటం జరిగింది.
మొదటి 4 ర్యాంకులు తెచ్చుకున్న ఈ క్రింది విద్యార్థులకు విశ్వహిందూపరిషత్ తరపున సర్టిఫికెట్ తో పాటు ప్రైజులు ఇవ్వటం జరిగింది.
మెదటి ర్యాంకు,సౌమ్యశ్రీ ,రెండవ ర్యాంకు, పూజిత




,మూడవర్యాంకు,నాజియా,నాల్గవ ర్యాంకు, వసంత, ఈ కార్యక్రమం సక్రమంగా నిర్వహించడానికి సహకరించిన స్కూల్ యాజమాన్యానికి మా కృతజ్ఞతలు. ఈ పోటీ పరీక్షలు నిర్వహించటంలో సహాయ సహకారాలు అందించిన తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ విశ్వహిందూ పరిషత్ తరపున సన్మానం చేసి జరిగింది.
ఈ కార్యక్రమములో వీరబల్లి వేణుగోపాల్, బజరంగ్‌దళ్ సంయోజక్, అన్నమయ్య విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు యనమల విశ్వనాథ్ విశ్వహిందూ పరిషత్ అన్నమయ్య జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ్, లోకేష్ లక్కిరెడ్డిపల్లి మండల (ఖండ) బజరంగ్ దళ్ ప్రముఖ్, పృథ్వీరాజ్ విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు, పాఠశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.
తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు
మన పురాణ ఇతిహాసాలలైన రామాయణ, మహా భారతాలను మనం రేపటి తరాలకు నేర్పించగలిగితే చాలు మంచి వ్యక్తి నిర్మాణం జరుగుతుంది.
వ్యక్తిత్వం బాగుంటుంది. జీవన విధానం ధర్మ బద్ధంగాఉంటుంది.మంచినడవడికఅలవరుచుకుం టుంది.తెలిపాడు

# ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందించాలి.

**- జనగణనకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలి**
**- అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, జనవరి 29:**

ప్రజలకుసంతృప్తికరస్థాయిలో సేవలు అందించాలని, జన గణనకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.
గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జనగణన, ఎన్ఎస్ఎంఈ పార్కులు, ద్వారా
అందించే సేవలు, అక్షర ఆంధ్ర, దేవాలయాలలో అందించే సేవలు, రెవెన్యూ సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు, అగ్నిమాపక శాఖ అందించే ఎన్ఓసీలు, రవాణా శాఖలో అందించే సేవలు తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశానికి మదనపల్లె కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ శివ



నారాయణ శర్మ హాజరయ్యారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జనగణన పై జిల్లా కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని జి ఎస్ డబ్ల్యు ఎస్ సిబ్బంది జనగణ లో పాల్గొంటారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను జనగణన వెబ్సైట్ లేదా మొబైల్ యాప్ లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ అందించే సేవలపై ప్రజల్లో అవగాహన పెంచి వాట్సాప్ ద్వారా సేవలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు అక్షర ఆంధ్ర కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. దేవాలయాలలో అందించే సేవలు, రెవెన్యూ సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు, అగ్నిమాపక శాఖ అందించే ఎన్ఓసీలు, తదితర అంశాలలో ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని సూచించారు.
యూరియా అందుబాటులో ఎటువంటి ఇబ్బందులు తలెత్త రాదన్నారు. భూముల రీ సర్వే ఫ్రీ పథకం నీటి సరఫరా మరియు వీధి దీపాలు తదితరాంశాలలో ప్రజల నుండి స్వీకరించిన అభిప్రాయాలపై
సమీక్షించుకొని, అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రజల సంతృప్తికర స్థాయిని పెంచాలని సూచించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. జన గణన పై గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని వాట్సాప్ ద్వారా అందుకునే సేవలనుపెంచాలనిసంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సేవలందించాలని, తగినంత సిబ్బంది ఉండేలా చూసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరనాత ఘనంగా బైబిల్ మిషన్ 88 వ మహాసభలు



**గన్నవరం: జనవరి 29 జనసముద్రం ప్రతినిధి సురేష్**

దేవదాసు అయ్యకి దైవప్రేరణతో అప్పగించబడిన బైబిలు మిషను 88వ అంతర్జాతీయ మహాసభలు ఆత్కూర్ గ్రామ పరిధిలోని బైబిలు మిషను గ్రౌండ్స్‌లో గురువారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమయ్యాయి. ఈ నెల 29, 30, 31 తేదీలలో మూడు రోజుల పాటు ఈ సభలు కొనసాగుతాయని సభల కన్వీనర్ బి. అద్భుత కుమార్ వెల్లడించారు.
కిక్కిరిసిన సభా ప్రాంగణం
మొదటి రోజు జరిగిన ఉదయం, సాయంత్రం ఆరాధనలకు భక్తులు పోటెత్తారు. కేవలం తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాల నుండి కూడా వేలాది మంది విశ్వాసులు తరలివచ్చారు. దైవజనుల ప్రసంగాలను వింటూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.
ప్రముఖుల ప్రసంగాలు
తొలిరోజు సభల్లో బైబిలు మిషను ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, రెవ యస్ శామ్యూల్ భూషణం. సెక్రటరీ, రెవ. జితేంద్ర నాయక్, జాయింట్ సెక్రటరీ రెవ యస్ సజీవం. లతోపాటు గవర్నింగ్ బాడీ సభ్యులు వాక్యోపదేశం చేశారు. భక్తుల ఆధ్యాత్మిక ఎదుగుదలకు, ఏసు దైవమార్గం ఎంత అవసరమో వారు వివరించారు.
భక్తులకు విస్తృత ఏర్పాట్లు
సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కన్వీనర్ అద్భుత కుమార్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు
- వసతి: వేలాది మందికి సరిపడా బస సౌకర్యాలు.
- భోజనం: మూడు రోజుల పాటు నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం.
సదుపాయాలు: తాగునీరు, ఏర్పాటు చేశారు.
“దేవుని కృపతో ఈ 88వ మహాసభలు అత్యంత విజయవంతంగా జరుగుతున్నాయి. భక్తులందరూ ఈ మూడు రోజులు ఆధ్యాత్మిక చింతనతో గడపాలని కోరుకుంటున్నాము,“ అని కన్వీనర్ తెలిపారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनसमुद्रम न्यूस Janasamudram News జనసముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
www.janasamudram.com
www.epaper.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136

# లడ్డూ కల్తీపై మేము చెప్పిందే నిజమైంది.

**- రసాయనాలతో లడ్డు తయారీ మహా పాపం**
**- టీటీడీలో నిబంధనల తుంగలో తొక్కి, స్వామివారి లడ్డూతో చెలగాటం ఘోర పాపం..మంత్రి మండిపల్లి**

**రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి29**



తిరుపతిలో లడ్డూ ప్రసాదాల తయారీలో జరిగిన కల్తీ వ్యవహారంపై గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అనుమానం వ్యక్తం చేశామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. నాడు చెప్పినట్టే సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని SIT దర్యాప్తులో నెయ్యి కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే శ్రీవారి లడ్డూలు, ప్రసాదాలు తయారు చేసినట్టు నిగ్గు తేలిందన్నారు.
చుక్క పాలు కూడా లేకుండా రసాయనాలతో నెయ్యి తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేయడం మహాపాపమని మంత్రి మండిపడ్డారు. తప్పు చేయలేదని చెప్పేవారు ఎందుకు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరిగారని ప్రశ్నించారు.
వైసీపీ ఐదేళ్ల పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యితో ప్రసాదాలు తయారయ్యాయని, దీనివల్ల కోట్ల రూపాయల శ్రీవారి నిధులు దుర్వినియోగమయ్యాయని ఆరోపించారు. టీటీడీ నిబంధనలను నీరుగార్చి, అర్హత లేని కంపెనీలకు టెండర్లు కట్టబెట్టి తిరుమలను అక్రమాల పుట్టగా మార్చారని విమర్శించారు. ఇప్పటికైనా కల్తీ చేసిన వారు తప్పు తెలుసుకుని స్వామివారిని క్షమాపణ కోరాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు.

# తిరుమల కల్తీ నెయ్యి కేడీల గుట్టును విప్పిన సిబిఐ, సిట్ చార్జ్ షీట్ : టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 29;**

తిరుమల దేవస్థానం లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు లేదని సిట్ పేర్కొన్నట్లు వైసీపి దుష్ప్రచారం... ఇటువంటి అంశాలను వ్యతిరేకిస్తూ...
మాచర్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీడీపీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు.
ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు
కొమెర దుర్గారావు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మథార్ సాహెబ్, బండ్ల శ్రీనివాసరావు, మాచర్ల వాసు,25వ వార్డు ఇంచార్జ్ దొడ్డా చందు, వెంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ గోవిందరాజు, జనసేన నాయకులు లాలా కృష్ణ, మాచర్ల పట్టణ బిజేపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, కొమెర అనంత రాములు, వజ్రం నాయక్, మాచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోలా నరసింహారావు, టిడిపి నాయకులు మంజుల అంజి, మంజుల వెంకటేశ్వర్లు ,కొమెర లక్ష్మి ,పచ్చిపాల అనురాధ,చల్లా నాగలక్ష్మి దుర్గా, టిడిపి యూనిట్ ఇంఛార్జ్ లు ,టిడిపి బూత్ ఇంఛార్జ్ లు ,టిడిపి నాయకులు,జనసేన నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపు వద్ద దౌర్జన్యం: వ్యక్తిపై కేసు నమోదుకు ఫిర్యాదు

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం,**
**సీతానగరం మండలం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**



రఘుదేవపురం ఇసుక ర్యాంపు వద్ద ఆదివారం ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకుంది. మొర్త గ్రామానికి చెందిన వడ్డి శ్రీనివాసరావు అనే వ్యక్తిపై బర్ల బాబూరావు అనే వ్యక్తి దౌర్జన్యానికి దిగినట్లు ఫిర్యాదుదారు ఇచ్చి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి రామ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ర్యాంపులో లోడుతో వెళ్తున్న లారీని బాబూరావు తన కారుతో అడ్డుకున్నాడని, దీనిపై నిలదీసిన శ్రీనివాసరావు మరియు అతని సహచరులను అసభ్య పదజాలంతో దూషించినట్లు బాధితుడు పేర్కొన్నారు. లారీలోని ఇనుప రాడ్డుతో కొట్టి చంపుతానని, తనకు రాజకీయ బలం ఉందని నిందితుడు బెదిరించినట్లు, ర్యాంపు తన కనుసన్నల్లోనే నడవాలని హెచ్చరిస్తూ, తన కారును బాధితులపైకి పోనిచ్చి చంపడానికి ప్రయత్నించాడని, తమకు ప్రాణహాని ఉందని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని రక్షణ కల్పించాలని ఫిర్యాదుదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై రామ్ కుమార్ తెలిపారు.

# నర్సరావుపేట లో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమం నకు తరలి వెళ్ళిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 29;**

పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఎస్ విఎన్ కాలేజీ లో



గురువారం జరిగే తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కటికల బాలకృష్ణ,తండా మస్తాన్ జానీ పలువురు కారంపూడి పట్టణ టిడిపి నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకులు బయలుదేరి వెళ్ళటం జరిగింది.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై కమిషనర్ రాహుల్ మీనా సమీక్ష



**తూర్పుగోదావరి జిల్లా,**
**రాజమహేంద్రవరం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఆయన ముందస్తు సమీక్ష నిర్వహించారు. గోదావరి ఘాట్లలో మెరుగైన పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, తాగునీరు, షవర్లు, దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని, పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్లలో కంట్రోల్ రూమ్‌లు, సీసీ కెమెరాలు, మైక్ సిస్టమ్ సిద్ధం చేయాలి. ప్రమాదాలు జరగకుండా గజఈతగాళ్లు, పడవలను అందుబాటులో ఉంచాలని, అన్ని ప్రధాన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉండాలని, అధికారులు మూడు షిఫ్టుల్లో అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేయాలనికమిషనర్‌సూచించారు.
ఈసమావేశంలోఅదనపుకమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## అధ్యక్ష, జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 29;**
పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ అధ్యక్ష మరియు జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో మాచర్ల పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## యద్దనపూడి స్మారక అవార్డుకు "ఎస్.కే.ఆజాద్" ఎంపిక!



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి 29**
ప్రముఖ పాత్రికేయుడు, సుప్రసిద్ధ సామాజిక కార్యకర్త కీ.శే. యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి స్మారక ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారానికి ఎస్.కే.ఆజాద్ బాబు ఎంపికయ్యారు.
ఈ విషయాన్ని అవార్డు ఎంపిక కమిటీ కన్వీనర్ డి. సోమసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
అవార్డుకోసంవచ్చినఎంట్రీలనుపరిశీలించి 2025సంవత్సరానికి గాను ఏడాది పొడవునా రాసిన వైద్యభరితమైన ప్రత్యేక వార్తా కథనాలకు చింతలపూడి ఆంధ్రప్రభ విలేఖరి ఎస్.కే. అజాద్ ను అవార్డు కమిటీ ఎంపిక చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.
అలాగే యద్దనపూడి పేరిట జిల్లాలోని సీనియర్ పాత్రికేయులకు చేస్తున్న గౌరవ సత్కారానికి ద్రోణంరాజు వెంకట రమణ (ఎడిటర్, గోపీ కృష్ణ, ఏలూరు) బి. రామ కోటేశ్వరరావు (సాక్షి, ఆకివీడు), ఎ . రుక్మాంగధరరావు రాజా (విశాలాంధ్ర ,తాళ్లపూడి) ను ఎంపిక చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి 15 వ వర్ధంతి సందర్భంగా జనవరి 31 వ తేదీ ఉదయం 10.30 గంటలకు
తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్, ఎ.పి.యు.డబ్ల్యూ.జే. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే సమావేశంలో అవార్డు ప్రదానం, గౌరవసత్కారాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమానికి ఎ.పి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర ఉపాధ్యక్షుడు , విశాలాంధ్ర బ్యూరో చీఫ్ చావా రవి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.
అవార్డు ఎంపిక కమిటీ సమావేశంలో తనతోపాటు సీనియర్ పాత్రికేయులు తేతలి గంగాధరరెడ్డి, గజపతి వరప్రసాద్, చిక్కాల రామకృష్ణ , యద్దనపూడి సుబ్బారావు , యడ్లపల్లి మురళీకృష్ణ పాల్గొన్నారని డి.సోమసుందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అధ్యక్ష, జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొన్న పంగులూరి అంజయ్య



**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 29;**
పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ అధ్యక్ష మరియు జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య పాల్గొనడం జరిగింది.

## అత్యంత వైభవంగా జరిగిన గీతాతత్వ బ్రహ్మాజ్ఞాన యజ్ఞం



**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, పల్నాడు జిల్లా, జనవరి 29;**
భగవద్గీత అర్ధ శతాబ్ది వార్షికోత్సవం సందర్భంగా గురువారం గీతాతత్వ బ్రహ్మ జ్ఞాన యజ్ఞము అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్వ జీవ శ్రేయస్సు సర్వలోక శాంతి కొరకు గీత గురూజీ పందిరి శ్రీశైలం, కాశి విశ్వనాథ స్వామి భక్తుల ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆధ్యాత్మిక ప్రేరణతో 8 గంధాలు రచించినట్లు వివరించారు. ఈనెల 23 నుండి 28 వరకు గీత గురూజీ నిలయంలో భగవద్గీత అర్ధ శతాబ్ది ఉత్సవాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. స్థానిక డి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సత్య సప్తహ దీక్షతో కార్యక్రమం ఏర్పాటు చేసి చేసినట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలని కోరారు. భగవద్గీత చదవడం వల్ల ప్రేమ, దయ, కరుణ ,భక్తి మనశ్శాంతి స్వద్భూతి, సత్ప్రవర్తన సద్గుణాలు కలుగుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో గీత ప్రచార మండలి జ్ఞానాశ్రమ సత్సంగ సభ్యులు ముప్పువరపు సీతాదేవి, గాంధీ, బి ఎల్ చెన్నకేశవరావు, పలు గ్రామాల సత్సంగ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇతరుల భూముల గుర్తింపుపై సబ్ కలెక్టర్ సమీక్ష



**అర్థవీడు జనవరి 29(జనసముద్రం న్యూస్)**
అర్థవీడు మండల పరిధిలో ఉన్న ఇతరుల భూములు గుర్తించి, వాటిని ప్రభుత్వ ఆన్‌లైన్ భూ రికార్డులలో నమోదు చేయాలనే లక్ష్యంతో మార్కాపూర్ సబ్ కలెక్టర్ శివరామి రెడ్డి అర్థవీడు తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మండలంలోని గ్రామాల వారీగా ఇతరుల భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించారు. భూ రికార్డులు, అడంగల్, 1-బీ, వెబ్‌ల్యాండ్ తదితర ప్రభుత్వ దస్తావేజులతో సరిపోల్చి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. గుర్తించిన భూములను ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.
భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో ఎం.ఆర్.ఓ నాగర్జున రెడ్డి, మండలంలోని వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## అట్లా రామిరెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించిన జీవి ఆంజినేయులు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,వినుకొండ;**
వినుకొండ మండలం విటంరాజుపల్లె గ్రామం బాలాజీ ఎస్టేట్స్‌లో అట్లా రామిరెడ్డి ఇటీవల మరణించారు.
విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు పలవురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి నెల ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్‌లు ఒకరోజు ముందే : ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 29, జనసముద్రం న్యూస్ :**
ఫిబ్రవరి నెల ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్‌లు ఫిబ్రవరి 1వ తేదీ ప్రభుత్వ సెలవు కావడంతో, ఒక రోజు ముందుగానే జనవరి 31 తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం లబ్ధిదారులు 2,71,344మందిలబ్ధిదారులకురూ.118,64,17,500 లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలోని 17 కేటగిరీలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కోసం, శుక్రవారం సంబంధిత పంపిణీ అధికారులు అవసరమైన మొత్తాన్ని ఉపసంహరించుకుని, ఆదివారం ఉదయం నుంచే లబ్ధిదారులకు పెన్షన్‌లు అందజేయాలని క్షేత్ర స్థాయిలో ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్ లకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. మండలాల వారీగా లబ్ధిదారులు , పంపిణీ చేయనున్న సొమ్ము వివరాలు అనపర్తి 10,087 4,33,30,000, బిక్కవోలు 10,363 4,41,59,000,చాగల్లు9,1303,96,16,000,దేవరపల్లి 10,776 4,67,23,000,గోకవరం 10,280 4,55,73,500,గోపాలపురం 8,912 3,84,68,000,కడియం11,6415,09,03,000,కపిలేశ్వరపురం 9,847 4,28,71,000,కోరుకొండ 11,992 5,42,75,500,కొవ్వూరు 9,921 4,30,05,500,కొవ్వూరు అర్బన్ 3,876 1,74,39,500,మండపేట11,6095,15,20,000, మండపేటఅర్బన్ 6,639 2,92,59,000,నల్లజేర్ల 11,291 4,91,02,500,నిడదవోలు 10,190 4,45,52,500,నిడదవోలుఅర్బన్4,1561,86,55,000,పెరవలి10,069 4,34,28,500,రాజమండ్రి అర్బన్ 27,814 12,21,36,000,రాజమండ్రి రూరల్19,7458,73,05,000,రాజానగరం15,30 16,75,32,500,రంగంపేట8,7193,78,73,000 రాయవరం9,9064,23,63,500,సీతానగరం11,2 864,86,89,000,తాళ్లపూడి7,6143,29,74,500 ,ఉండ్రాజవరం 10,180 4,46,62,500. జిల్లా వ్యాప్తంగా జనవరి 31 వ తేదీ శనివారం ఉదయం నుంచి పంపిణీ చేయుటకు 4,600 మంది పిడిఓలను సిద్ధంగా ఉంచడం జరుగుతుందనీ, అందులో భాగంగా తగిన ఉత్తర్వులు జారీ చెయ్యడం
జరిగిందని జిల్లా గ్రామాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి నగేష్ తెలియ చేశారు.

## గాల. చెంగల్ రెడ్డి, గాల. వెంకట లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం మరియు వీరి కుమారుడు గాల .వెంకట శేషారెడ్డి ల జ్ఞాపకార్థం అద్భుత అన్నదానం



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జనవరి 29**
ఆంధ్ర ప్రదేశ్ కడప జిల్లా రాజంపేట మండలం పోలి గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు గాల.చంగల్ రెడ్డి, గాల. వెంకట లక్ష్మమ్మ, ల జ్ఞాపకార్థం మరియు వీరి తనయుడు కీర్తిశేషులు గాల .వెంకట శేషారెడ్డి ల జ్ఞాపకార్థం పోలి గ్రామ వాస్తవ్యులు హైదరాబాద్ ప్రధాన పట్టణం నివాసులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కో-ఆపరేటివ్ బ్యాంక్ విశ్రాంత జనరల్ మేనేజర్ గాల .వెంకట సుబ్బారెడ్డి, వారి ధర్మపత్ని గాల. అరుణమ్మ, వీరి తనయులు, గాల.సుమంత్ రెడ్డి, యు.ఎస్.ఏ , ప్రణీత్ రెడ్డి ఆస్ట్రేలియా ఎన్.ఆర్.ఐ దేశాల నుండి ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరము నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదనాశ్రమం నందు అద్భుతమైన మహోన్నతమైన గొప్ప అన్నదానం ఏర్పాటు చేసి గొప్ప మానవత్వం చాటుకున్న గాలా కుటుంబ సభ్యులు గాలా కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు కీర్తిశేషులు గాలా . చంగల్ రెడ్డి గాల. వెంకట లక్ష్మమ్మ, గాల .వెంకట శేషారెడ్డి వారు ఏ లోకంలో ఉన్న పేదల ఆకలి తీరుస్తూ పేదల మనసులలో కొలువై ఉన్నారని ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేక నివాళులు ద్వారా తెలిపారు.
అలాగే సమాజంలో ప్రతి ఒక్కరు పిల్లల పుట్టినరోజులకు పెద్దల పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు
9703105755,9030068619,7382868619, 8501005384,7893603901,9440883354.



# సీఎం కప్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డిండి తహసిల్దార్

**జనసముద్రం న్యూస్ జనవరి 29 : డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం సీఎం కప్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ టోర్నమెంటును ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక తహసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ టోర్నమెంట్ లోని కబడ్డీ,ఖో-ఖో,వాలీబాల్ క్రీడల యొక్క ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది.
క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,ఎంఈఓ



గోప్యానాయక్,జడ్పీహెచ్ఎస్ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య,ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి,డిండి పంచాయతీ సెక్రెటరీ (ఎఫ్ఏసి) కుర్ర చిరంజీవి,సర్పంచ్



నల్లగంతుల రవి,ఉప సర్పంచ్ కౌసర్ రషీద్, మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు,గ్రామస్తులు,క్రీడాకారులుతదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ డిండియే నాధ్యేయం :- సర్పంచ్ రవి





**జనసముద్రం న్యూస్ జనవరి 29 : డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో స్వచ్ఛ డిండి పరిరక్షణే ధ్యేయంగా గురువారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై ఉన్న కూరగాయలదుకాణలు,కిరాణాషాపులనుసందర్శించారు.
ఈసందర్భంగాసర్పంచ్‌రవి సంబంధిత యజమానులకు, గ్రామప్రజలకు తగిన సూచనలు చేసి,స్వచ్ఛ డిండి అభివృద్ధికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేసి,అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లగంతుల రవి, సెక్రటరీ కుర్ర చిరంజీవి,వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు అతికారి వెంకటయ్యకు జనసేన నాయకుల నివాళి





**సిద్ధవటం: జనసముద్రం ప్రతినిధి సురేష్**

కడప జిల్లా రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు అతికారి వెంకటయ్య సంతాప సభ సిద్ధవటం గ్రామంలోని వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జనసేన రాష్ట్ర మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు హాజరై వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**సంతాప సభలో పాల్గొన్న వారిలో:**

ఎ.వి. రత్నం జనసేన పార్టీ కోశాధికారి
మండలి రాజేష్ జనసేన రాష్ట్ర కార్యదర్శి & ఎపిఐఐసి డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ గన్నవరం జనసేన నాయకులు & ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లగోపుల చలపతి ఏపీకార్మిక సంక్షేమ డైరెక్టర్ & కైకలూరు జనసేన నాయకులు
సందు పవన్ గుడివాడ జనసేన నాయకులు
బోలిశెట్టి శ్రీకాంత్ మైలవరం జనసేన నాయకులు
వికృతి శ్రీనివాస్ బాబు – కొరియర్ శీను
మచిలీపట్నం జనసేన నాయకులు
ఎలక్ట్రిక్ రమణ, తుంగ రమణ కడప జనసేన నాయకులు చిన్న నెల్లూరు జనసైనికుడు
నివాళులు అర్పించిన అనంతరం నాయకులు వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
పార్టీ అభివృద్ధికి వెంకటయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు.

# శ్రీవారి ధర్మ అప్పారాయ నిలయంలో ఏసీ డీలక్స్ గదికి రూ. 10 లక్షలు విరాళం.



**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా జనవరి 29 ద్వారకా తిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కొండపైన ఉన్న శ్రీధర్మ అప్పారాయ నిలయంలో ఏసీడీలక్స్‌గది కి గురువారం హైదరాబాదు వాస్తవ్యులు టి.యు. భాస్కరరావు రూ. 10,00,000/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు దాతలకు దేవస్థానం ఈవో వై . భద్రాజి విరాళం బాండును అందజేసి అభినందించారు. దాతల కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్

**జనసముద్రం న్యూస్, ఏలూరు జిల్లా జనవరి 29 :**

ములుగు జిల్లా, తడ్వాయి మండలం, మేడారం లో జరిగే ప్రపంచ ప్రసిద్ధి చెందిన మహాకుంభమేళ శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 సందర్భంగా జిల్లా కలెక్టర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మహాజాతర సందర్భంగా జనవరి 30వ తేదీ (శుక్రవారం) రోజున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ అద్విత్ కుమార్ సింగ్ గురువారం ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.
శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతరకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచికూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని,




ఈ నేపథ్యంలో మేడారం, తడ్వాయి పరిసర ప్రాంతాల్లో భారీగా జనసంచారం ఉండనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. భక్తుల భద్రత, రవాణా సౌలభ్యం, శాంతిభద్రతల నిర్వహణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.
జిల్లా యంత్రాంగం ఇప్పటికే మహాజాతరకు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేసిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.
విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ సెలవు విషయాన్ని గమనించి జిల్లా పాలనకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
మేడారం మహాజాతరను ఘనంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు.

# అశ్వారావుపేట అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యంఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**జనసముద్రం న్యూస్, భద్రాద్రి జిల్లా ప్రతినిధి జనవరి 29**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా కొనసాగుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారానికి శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్వయంగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి శశికళ విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే ఆరవ వార్డులో విస్తృతంగా పర్యటించారు.
ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, సీసీ రోడ్ల అవసరం, వీధి దీపాల కొరత, పారిశుధ్య సమస్యలు వంటి అనేక అంశాలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలన్నింటినీ గమనించిన ఎమ్మెల్యే.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఈ సమయంలోనే వాటికి శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడమే. మహిళలు స్వయం సమృద్ధిగా నిలబడాలంటే రాజకీయాల్లో వారి భాగస్వామ్యం తప్పనిసరి. ఆరవ వార్డులో ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహించగల నాయకురాలు జూపల్లి శశికళ ఆమె గెలిస్తే వార్డు అభివృద్ధికి వేగం వస్తుంది అని పేర్కొన్నారు.
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన



కల్పించారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆర్థిక భద్రత కల్పించే పథకాలు, పేదలకు గృహాల కల్పన, విద్యార్థులకు సహాయ పథకాలు, రైతులకు అందిస్తున్న మద్దతు వంటి కార్యక్రమాలను వివరించారు.
ఇవన్నీ కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని కోరారు.
ఆరవ వార్డు అభివృద్ధి ప్రణాళికలపై రానున్న రోజుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంపు, పార్కులు మరియు కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి వంటి పనులకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలిపారు.
ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని ప్రజలతో నిత్యం మమేకమై పర్యవేక్షించే నాయకత్వం శశికళ అని.కొనియాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి శశికళ మాట్లాడుతూ,ఎన్నికల కోసం మాత్రమే కాదు, ఎప్పటికీ ప్రజల మధ్యే ఉండే నాయకురాలిగా పనిచేస్తాను. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.సహకారంతో ఆరవ వార్డును



అభివృద్ధి పథంలో నడిపిస్తాను. ప్రతి సమస్యపై తక్షణమే స్పందించే కౌన్సిలర్‌గా నిలుస్తాను అని అన్నారు.
ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల మరియు మున్సిపల్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.
చివరగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆరవ వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,
“ఆరవ వార్డుకు అభివృద్ధి కావాలంటే, మహిళా నాయకత్వానికి బలం చేకూర్చాలంటే, జూపల్లి శశికళ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి. కాంగ్రెస్ పార్టీకి వేసే ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి, అభివృద్ధికి వేసే ఓటు” అని పిలుపునిచ్చారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram